జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 31 | మే | 2025 | పేజీలు: 15



## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ 15

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

### 144 ఇండ్లు పేదలలో పేదలను మాత్రమే ఎంపిక

10 ఏళ్ల తర్వాత ఇందిరమ్మ ఇండ్లు

జూన్ 9 లోపు ముగ్గు వేసుకుని త్వరగా ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తా

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, మే 30 (ప్రజా జ్యోతి):** అవినీతికి అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం పట్టణానికి చెందిన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో మొదటి విడతలో 144 ఇల్లు మంజూరు అయ్యాయన్నారు. రెండు నెలల్లో హుస్నాబాద్ ..మిగతా 15లో

# కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మిగతా 2లో



జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాలలో వ్యవసాయ కార్యచరణ, వడ్ల కొనుగోలు, అంటువ్యాధులు, భూభారత్ రెవెన్యూ సదస్సు లు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల అమలుపై ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ప్రభుత్వ పథకాల అమలులో ఆశించిన ప్రగతి
# సాధించాలి
### నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం

ధాన్యం సేకరణలో భేష్

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేయాలి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ



**మహబూబ్ నగర్, మే30 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నారాయణ పేట, మహబూబ్ నగర్ జిల్లాలలో వ్యవసాయ కార్యచరణ, వడ్ల కొనుగోలు, అంటువ్యాధులు, భూభారత్ రెవెన్యూ సదస్సులు ..మిగతా 2లో

# జర్నలిస్టులు ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిలు



### జర్నలిస్టులు డిజిటల్ రంగంపై అవగాహన కలిగి ఉండాలి

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

జర్నలిస్టులు సమాజానికి నిజమైన సమాచారం అందించేందుకు కృషి చేయాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

డ్రక్స్ రహిత జిల్లాగా కృషి చేస్తాం

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ మే 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** శుక్రవారం తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం, మన్ననూర్ అటవీ శాఖ సమావేశ మందిరంలో తెలంగాణ మీడియా ..మిగతా 13లో



### జూన్2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం
# ఘనంగా నిర్వహించాలి
### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, మే30, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2 న ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మునిసిపల్ అధికారులు, పలు శాఖల ..మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ నాయకుల వేధింపుల వల్ల అమాయకుడు బలవడం అత్యంత అవమానవీయం

మొదటి పేజీ తరువాయి...

బోరబండ డివిజన్ బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్దార్ కాంగ్రెస్ కార్పొరేటర్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం ఎంతో కలచివేసిందని, గత కొన్ని నెలలుగా సర్దార్ ని పలు రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. 15 రోజుల క్రితం సర్దార్ ఇంటిని సైతం కూల్చి వేయించారు అని, అన్ని వైపుల నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు. రెండున్నర ఏళ్ల వయసున్న పిల్లలు, భార్య అనాధలు అయ్యారని ఇలా అమాయక ప్రజలను వేధిస్తూ రాక్షసుల్లా పీడిస్తున్న ఇలాంటి నాయకులను క్షమించరాదని, వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు కూడా వీరి అరాచకాలను గమనిస్తున్నారని తొందరలోనే ఇటువంటి నాయకులకు ముగింపు పలికే రోజు వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో పది సంవత్సరాలు అధికారులు అనుభవించి కాంగ్రెస్ కు వెళ్ళిన నాయకులే ఈ అరాచకాలు చేస్తున్నారు అని, పిసిసి అధ్యక్షుడు గమనించాలి అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న, మధ్య తరగతి కుటుంబాలు ఇల్లు కట్టుకుంటే స్వాగతించాంఅని, ప్రతి సోమవారం ప్రజావాణిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిల్డింగ్ లపై పిర్యాదులు చేయడం, బెదిరించి నిర్మాణదారుల వద్ద డబ్బులు దండుకోవడం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ఇదే నా అని ఎద్దేవా చేసారు. శేరిలింగంపల్లిలోని అయ్యప్ప సొసైటీలో ఎలాంటి పర్మిషన్లు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే ఎందుకు కూల్చివేతలు చేపట్టలేదు అని? బిఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ మృతికి కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలి అని అన్నారు. అలగే ఫతేనగర్ బ్రిడ్జి కోసం నాటి మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించి శంకుస్థాపన చేశారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం పోవడం వల్లే మొన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి అని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఫతే నగర్ బ్రిడ్జి, అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని లేని ఎడల బ్రిడ్జి వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రజల పక్షాన పోరాడతాము అని తెలిపారు.

## జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి...

అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తి భద్రతా ఏర్పాట్లు చేయాలని ,ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహాల భద్రత దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పోలీస్ బృందాలు అందుబాటులో ఉండాలన్నారు.సీసీ టీవీ నిఘా, స్పెషల్ సెక్యూరిటీ బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నృత్యాలు, తెలంగాణ గర్వకారణాలపై డిజిటల్ ప్రదర్శనలు , సాంస్కృతిక కార్యక్రమాలు, స్థానిక కళాకారుల ప్రదర్శనలు నిర్వహించాలని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేయాలని ఉచిత ఔషధ కూడా అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్ శాఖ , పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలు చేయాలని, జిల్లాను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించి, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద శుభ్రపరచాలన్నారు. విద్యుత్ శాఖ, నీటి సరఫరా శాఖలతో సహకరించి వేడుకలు జరిగే ప్రాంతాల్లో నిరంతర సరఫరాకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు పెద్దఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, గౌరవాన్ని ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమాలన్నీ సజావుగా జరిగేలా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదుపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో ఆశించిన ప్రగతి సాధించాలి

మొదటి పేజీ తరువాయి...

ఇందిరమ్మ ఇండ్లు, రాజు యువ వికాసం పథకాల అమలుపై ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాల శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, జి మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబే దుల్లా కొత్వాల్, కలెక్టర్లు విజయేందిర బోయి, సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చేయడం అధికారుల బాధ్యత అన్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రకారం పైలెట్ మండలం లలో వచ్చిన దరఖాస్తులు భూ భారతి పోర్టల్ ద్వారా పరిష్కారం చేయాలన్నారు. మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక, విత్తనాలు, ఎరువుల లభ్యత పై ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ లు, పౌర సరఫరా శాఖ అధికారులు జిల్లాలో విత్తనాలు, ఎరువులు లభ్యత, పంట నష్టం జరిగిన వివరాలు, నష్ట పరిహారం వచ్చిన వివరాలను మంత్రులకు వివరించారు. అప్పట్లో ఇండ్ల స్థలాలు మనమే ఇచ్చామని, ఇప్పుడు కూడా మనమే ఇస్తున్నామని మంత్రి రాజనర్సింహ స్పష్టం చేశారు. అయితే మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకుంటే యజమాని బాధ్యతే అన్నారు. బేస్ మెంట్ , లెంటల్ లెవెల్ లలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయితే జిల్లా శాసన సభ్యుల కోరినట్లు గ్రామ సభల్లో ప్రకటించిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్లు మంజూరు చేసే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన చెప్పారు. జిల్లాలో దేవాదాయ, వక్ఫ్, శిఖం, అసైన్డ్ భూములు ఎన్ని ఉన్నాయన్నే వివరాలను కలెక్టర్లు అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం గురించి రెండు రోజుల్లో జరిగే క్యాబినెట్ మీటింగ్ లో చర్చించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గతేడాది వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రస్తుతం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త ల పై ముందస్తు కార్యాచరణ ను సిద్ధం చేయాలని మంత్రి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గతేడాది మహబూబ్ నగర్ జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదు అయ్యాయని, ఈ సారి అలా జరగకుండా



ముందస్తుగానే వార్డుల వారీగా దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామని కలెక్టర్ విజయేందిర బోయి మంత్రికి తెలిపారు. నారాయణపేట జిల్లాలోనూ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ లలో ఫాగింగ్ యంత్రాలు లేవని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సీజన్ ఈ సారి ముందే ప్రారంభం అయిందని వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపాలిటీల అధికారులు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను మంత్రి వివరించారు. జూన్ మొదటి, లేదా రెండో వారంలో వైద్య ఆరోగ్యశాఖపై నారాయణపేట, మహబూబ్ నగర్ లలో ప్రత్యేక సమీక్ష చేస్తానని తెలిపారు. కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించే రిపోర్ట్ లను ఆయా జిల్లాల శాసన సభ్యులకు కూడా పంపించాలని మంత్రి సూచించారు. నారాయణపేట నుంచి మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను మహబూబ్ నగర్ నుంచి అంబులెన్స్ డ్రైవర్లు హైదరాబాద్ లోని వెల్ నెస్ సెంటర్‌కు తీసుకు వెళ్తున్నారని మంత్రి దామోదర రాజనర్సింహ కు నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యే లు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి అంబులెన్స్ డ్రైవర్ల వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్లు, జిల్లా అధికారులు పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులను రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సూచించారు. వాటితో పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను ప్రతీ నెల తనిఖీలు చేయాలని సూచించారు. వాటితో పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను ప్రతీ నెల తనిఖీ చేసి రిపోర్టు తయారు చేయాలన్నారు.

మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎం. ఆర్.ఐ త్వరలో ఏర్పాటు చేయిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. అలాగే సి.టి.స్కాన్ కూడా ఏర్పాటు చేస్తామని, అలాగే జాతీయ రహదారి పై ప్రతి 35 కిలో మీటర్ల కు ఒకటి చొప్పున ట్రామా సెంటర్,

మహబూబ్ నగర్ లో రీజియనల్ క్యాన్సర్ సెంటర్ ను, ఆర్గాన్ రిట్రివల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాల ను టాస్క్ ఫోర్స్ టీమ్ లు తనిఖీ లు నిర్వహించి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మన ప్రభుత్వం వచ్చాకే వరి కి బోనస్ ఇస్తున్నామని, ఆ క్రెడిట్ మన ప్రభుత్వానికే దక్కాలన్నారు. నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంత మంది రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సి.ఎం.అర్ బకాయి లు ఉన్నారని జూపల్లి అధికారులను ప్రశ్నించారు. మహబూబ్ నగర్‌లో 2023-24కు సంబంధించి ఒక మిల్లర్ 3.7 కోట్ల బకాయిలు ఉన్నారని, నారాయణపేట లో 10 రైస్ మిల్లర్ల నుంచి 2019-20 నుంచి ఇప్పటిదాకా 53 కోట్ల బకాయి ఉన్నారని అధికారులు తెలపగా, వారి నుంచి కలెక్టర్ లు రికవరీ చేయాలని మంత్రి జూపల్లి అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు లో తరుగు లేకుండా చూడాలన్నారు. ఈ విషయంపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా ఈ యాసంగిలో ఎంత మంది రైతులతో ఎంత ధాన్యం కొనుగోలు చేశాం, ఎంత మంది రైతులకు బోనస్ వచ్చిందనే వివరాలను, పంట నష్టం ఎంత జరిగింది, నష్ట పరిహారం వచ్చిన వివరాలను, వరి సేకరణ నియోజకవర్గం వారీగా వివరాలు ఎమ్మెల్యేలకు పంపించేలా చూడాలని మంత్రులను కోరారు. అలాగే జిల్లాల లో నకిలీ విత్తనాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు.ఎన్ని కేసులు నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. పైలెట్ మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?ఎటువంటి భూ సమస్యలు ఉన్నాయి.? భూ భారతి చట్టం ప్రకారం తహశీల్దార్,అర్.డి. ఓ,అదనపు కలెక్టర్ తమ దగ్గరకు వచ్చిన దరఖాస్తులు నిర్దేశిత సమయం లోగా పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, అన్యాక్రాంతం భూములు వివరాలు సమాచారం అందించేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్, వాట్సాప్ నెంబర్ ప్రజలకు తెలుపాలని మంత్రి జూపల్లి కృష్ణా రావు కలెక్టర్లకు సూచించారు. అయితే సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్ గా ప్రభుత్వ భూముల పంపిణీ కి ఒక అసైన్డ్ కమిటీ ఉండేదని, మళ్ళీ ఆ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. కోయిల కొండ లో ఉన్న సీ హెచ్ సి ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బేస్ మెంట్ వేసుకున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు. గండిడ్ మండలంలో బీపీ, షుగర్ మాత్రలను పంపిణీ చేయడం లేదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, ముడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్తీ చిల్లీ కేఫ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 30:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హెల్తీ చిల్లీ కేఫ్ ను శు క్రవారం నాడు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపాడు మంచి లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్. మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్. వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్. హాస్పిటల్





డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్.సాదుల్లా. హాధీ. ఫయాజ్. అవేజ్ .ముస్తాఖ్.జమీర్.మక్సూద్ హుసేన్.అజ్మత్ అలి. తఖి.మోయిాజ్.జహీర్. తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను
# ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):**
జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 2 వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ వేడుకల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు జరుగుతాయని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను సూచించారు. వేదిక, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖ చేయాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి విద్యార్థులనుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు

**అధిక ఫీజులను అరికట్టడానికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి**

**సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :**
తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ వారి రక్తాన్ని తాగుతున్నారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ అన్నారు. శుక్రవారం
కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ విద్యార్థి విభాగమైన ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కళాశాలలో అదిక ఫీజులు వసూలు అట్టి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారికి వినతి పత్రం అందించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్య పేరిట ఒక మాఫియా లాగా దోపిడీ చేయడం జరుగుతుందని, పలు కార్పొరేట్ కళాశాలలలో అధిక ఫీజులు వసూల్ చేస్తూ అలాగే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పుస్తకాల అమ్మడం నేరం, కానీ ఈ కళాశాలలో దానికి గవర్నమెంట్ కు వ్యతిరేకంగా పిల్లల తల్లిదండ్రుల రక్తం తాగుతూ వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. దీనివల్ల తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కుల, మతాలకు అతీతంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు. కళాశాలలు చేసే దోపిడి వల్ల అమాయకమైనటువంటి తల్లిదండ్రులు వీరి మాయలో పడుతూ మోసపోతున్నారు. కావున మీరు రాబోయే విద్యా సంవత్సరం 2025బి 2026 కు వీటిని అరికట్టడానికి ఒక విద్యా చట్టాన్ని అమలు చేయాలని మనవి చేశారు. అలాగే మన ప్రభుత్వ కళాశాలలు కూడా మంచి విద్యను అందిస్తున్నటువంటి విషయం వారికి తెలియజేయాలి. సెక్రటరీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలలో తొక్కే కళాశాలపై కళాశాలపై తక్షణమే చర్యలు తీసుకుంటామని అన్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆగమైతున్నటువంటి విద్యను కాపాడుతూ ఈ కార్పొరేట్ కళాశాలలో చేస్తున్నటువంటి విద్య మాఫియాను వెంటనే అరికట్టాలని వారు విన్నపం చేశారు.

## పెంచి పోషించింది బిఆర్ఎస్ పార్టీనే

**కెపిహెచ్బి కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలకు అండ ఉన్నది మీ అనుచరులు కదా...?**

**కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



**బాలానగర్, మే 30 (ప్రజా జ్యోతి) :**
పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి పార్టీలో పెంచి పోషించింది నీవే, వాళ్లకు వెన్నతో పెట్టి విద్య నేర్పించావు, అంతటికీ కారణం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావే అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు, తప్పులు చేసేది మీరు, మీద నుండి కాంగ్రెస్ పార్టీ అని అనవసరంగా నోరు పారేసుకుంటున్నారని అన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించిన విషయాలన్నీ అబద్ధమే అన్నారు. మీడియా మైకు గొట్టాలు కనిపించగానే ఎమ్మెల్యేకు ఎక్కడ లేని పూనకం వస్తుందని పేర్కొన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూకట్ పల్లి ఎమ్మెల్యే అనుచరులు చేసిన అక్రమ నిర్మాణాల వెలికి తీస్తే బండారం బయటపడుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు సతీష్ అరోరా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలు కోకొల్లలు. అప్పుడు ఎమ్మెల్యేకు తన అనుచరుల ఆగడాలు కనిపించలేదా అని ప్రశ్నించారు.

పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజభోగాలు అనుభవించి ఇప్పుడు ఏమీ లేకపోవడంతో పిచ్చి లేస్తుందన్నారు. ఎమ్మెల్యే అనుచరులే కాకుండా బిఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టి విపరీతంగా డబ్బు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య





**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో శ్రీ దశావతార సైత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రాజగోపుర కలశ ప్రతిష్ట బ్రహ్మోత్సవాలను ఘనంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దైవచింతలను అలవాటు చేసుకుని భక్తి భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, శ్రీపాల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియచేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. కొరడాల నరేష్**



**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :**
బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ ఆయనకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కొరడాల నరేష్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, బిజెపి పార్టీలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి, కూకట్ పల్లి డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అవినాష్ పటేల్, లోకేష్, సిద్ధార్థ్, దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ ఏసీపీ, సీఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన న్యాయవాది ఎల్ ఎస్ రావు



**బాలానగర్, మే 30 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రముఖ న్యాయవాది, టాక్స్ కన్సల్టెంట్ ఎల్.ఎస్. రావు శుక్రవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డిని, ఇటీవల రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ చేతుల మీదుగా ఉత్తమ ఎస్.హెచ్.ఓగా పరితోషకం అందుకున్న టి. నర్సింహా రాజును మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

# దివ్యాంగులు మనోధైర్యంతో ఉండాలి

**దివ్యాంగుల ఆర్కెస్ట్రా బృందానికి రూపాయలు 1,16,610 సహాయం**

**దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాల అమలు**

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



సంగారెడ్డి , మె 30 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల ఆర్కెస్ట్రా బృందానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు 1, 16,610 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ

దివ్యాంగులమని కలత చెందకుండా మనోధర్యం తో ఉండాలని తెలియజేశారు. దివ్యంగుల కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి వయోవృద్ధుల దివ్యాంగుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి సతీష్ దివ్యాంగులు లక్ష్మి నగేష్ భాగ్య పద్మ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# నటుడు సిద్ధార్థ మల్హోత్రాతో 'రియల్' ప్రచారం ప్రారంభం

హైదరాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) :




దేశంలోని ప్రముఖ సహజ ఆరోగ్యం, ఆయుర్వేద ఉత్పత్తుల కంపెనీ డాబర్ ఇండియాకు చెందిన నెం.1 ప్యాకేజ్డ్ పళ్ల రసాలు, పానీయాల బ్రాండ్ అయిన రియల్ సంస్థ 'రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లతో ఎప్పుడూ రియల్గా ఉండండి' అనే పేరుతో బాలీవుడ్ ప్రముఖ నటుడు సిద్ధార్థ మల్హోత్రాతో తన సరికొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఆ సంస్థ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ మయాంక్ కుమార్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చక్కటి ఆరోగ్యం కోసం పంచదార లేకుండా శరీరాన్ని పూర్తి ఆరోగ్యకరంగా ఉంచే పానీయాలు(రియల్ యాక్టివ్ కొబ్బరినీళ్లు) దోహదం చేస్తాయని ఫుడ్స్ విభాగం మార్కెటింగ్ జీఎం మోనిషా ప్రషేర్ పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు లక్ష విరాళం అందజేసిన డివిఆర్

చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ దశావతార సహిత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం కలశ ప్రతిష్ట బ్రహ్మోత్సవాలకు చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ఆలయ అర్చకులకు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలి

**-జిల్లాలో ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు చర్యలు**

**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



నాగర్ కర్నూల్, మే 30ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ తన చాంబర్లో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, డీఎఫ్ వో రోహిత్ గోపిడి తో కలసి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని జిల్లాలో అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బాధ సంతోష్ ఆదేశించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్, ఆర్ఓఎఫ్ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతుల ఆర్థిక,జీవన ప్రమాణాలను



మెరుగుపరచడానికి మండల స్థాయి కమిటీ ద్వారా భూగర్భ జల సర్వేలను నిర్వహించి

మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి,బోరు బావులను నిర్మించి,సోలార్ పద్ధతిలో మోటర్లను వాడుతూ డ్రిప్ ఇరిగేషన్ ద్వారా హార్టికల్చర్,వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పథకానికి అర్హులైన వారికి అందేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి ఆసక్తి కలిగిన గిరిజనుల రైతులకు ఈ పథకం ఆవశ్యకతను వివరించాలన్నారు.ఇందిరా సౌర

గిరి జలవికాసం పథకాన్ని ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గంలో మాచారం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారని,అందుకనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పనిచేసే పథకాన్ని విజయవంతంగా అమలు అయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుంది

**కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసిగిపోయారు**

**కార్పొరేటర్ లతో క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు విసికెత్తిపోయారని, ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గ కార్పొరేటర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారు అని, వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారు అని, వారికి అండగా ఉండాలి అని తెలిపారు. బిఆర్ఎస్ పరిపాలన లో కెసిఆర్ నాయకత్వం లో ఎప్పుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అని అన్నారు. ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారు అని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దమ్ నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి, పగడాల శిరీష బాబురావు, మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ లేని సమాజ నిర్మాణమే జనసేవా దళ్ లక్ష్యం

**- జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్**




చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):

దోపిడీ లేని సమాజ నిర్మాణమే జనసేవా దళ్ లక్ష్యం అని జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ అన్నారు. చేవెళ్లలో గత ఐదు రోజులుగా జరుగుతున్న జనసేవ దళ్ శిక్షణ శిబిరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన జనసేవా దళ్ కార్యకర్తలకు జనసేవా దళ్ కర్తవ్యాలు లక్ష్యాలు బోధిస్తూ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ కి 100 సంవత్సరాలు నిండిన సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో ముగింపు సభ సందర్భంగా పదివేల మంది జనసేవా దళ్ కార్యకర్తలతో కదం తొక్కించేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని ఈ క్యాంపులో యువకులు విద్యార్థులు మహిళలు పాల్గొని సామాజిక సేవ ప్రజలు విపత్కర పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయటానికి జనసేన కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు రోజురోజుకు పెరిగిపోతున మతోన్మాదానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకునేందుకు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు పేదలకు అండగా నిలబడి రియల్ ఎస్టేట్ భూ కబ్జాదారులను నియంత్రించేందుకు యువ కమ్యూనిస్టులను తయారు చేస్తూ దోపిడి పాలక ప్రభుత్వాలను ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ కే రామస్వామి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, జనసేవ దళ్ నాయకులు మురళి, మోహన్, కరుణ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్య

- మృతదేహంతో కుటుంబీకుల, బంధువుల ఆందోళన
- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- ధర్నా ఆందోళనతో మృతదేహం వద్ద ఉద్రిక్తపరిస్థితి
- కుటుంబానికి న్యాయం చేస్తామని అధికారుల హామీ
- 'డాడీ లే డాడి' అంటూ రోధించిన పదేళ్ల చిన్న కూతురు



**యాచారం, మే 30 (ప్రజాజ్యోతి):** తనకు ఇందిరమ్మ ఇల్లు రాలేదని మనస్థాపం చెందిన ఓ వ్యక్తి తనువు చాలించాడు. చింతపట్లలో శుక్రవారం తెల్లవారు జామున దొడ్డి అశోక్ 45 ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అశోక్ మృతి చెందడంతో కుటుంబంలోనూ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. గ్రామంలోని పలువురు స్థానికులు తెలిపిన వివరాల మేరకు అశోక్ ఇందిరమ్మ ఇల్లు మంజూరి కోసం దరఖాస్తు చేసుకోగా ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలోనే తనకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. కాగా ఇంటి నిర్మాణానికి స్థలం లేకపోవడంతో బంధువులను ఇంటి స్థలం ఇవ్వాలని కోరిన నిరాకరించారు. పైగా స్థలం లేకపోవడంతో అశోక్ పేరును జాబితా నుంచి తొలగించారు. కాగా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో అశోక్ ఈ నెల 23న మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగుల పంపిణీలో



అధికారులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించారు. అశోక్ మృతి కన్నా ముందు తన చావుకు కారణం కాంగ్రెస్ నాయకులే అంటూ తన అర చేతిపై రాసుకుని మృతి చెందాడు. అశోక్ మృతితో గ్రామస్తులు, కుటుంబీకులు, బంధువులు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మృతదేహంతో ఆయన కుటుంబానికి న్యాయం చేయాలంటూ లేదంటే అక్కడ నుంచి కదిలేది లేదంటూ ధర్నా ఆందోళనకు దిగారు. దాదాపు పదేళ్ల తన చిన్న కూతురు "డాడీ లే డాడీ" అంటూ రోధించిన తీరు హృదయాలను కలచి వేశాయి. మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని నిరుపేద కుటుంబం కావడంతో అశోక్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అశోక్ కుటుంబానికి ఖచ్చితంగా ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు. విషయం తెలుసుకున్న ఏసీపీ కేవీపీ రాజు, సిఐ నందీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో శైలజ ఆందోళన స్థలానికి చేరుకొని ఆందోళనకారులతో మాట్లాడారు. అశోక్ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా 120 గజాల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బంధువులు, కుటుంబీకులు మృతదేహాన్ని గ్రామపంచాయతీ నుండి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్ పల్లి మండల పరిధిలో గల మహాలింగపురం సియంఆర్ గార్డెన్‌లో యువ నాయకుడు దేవులపల్లి సందీప్ రెడ్డి సోదరుడు దేవులపల్లి సతీష్ రెడ్డి వివాహ వేడుకలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శుక్రవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు. అలాగే డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆలంపల్లి వీరెందర్ రెడ్డి, పెద్దొళ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు కెప్టెన్ అంజన్ గౌడ్, శేరి శివారెడ్డి, అంతారం మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య, చౌదరి గూడ మాజీ జడ్పీటీసీ రాములు, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, ప్రముఖ వ్యాపారులు ఆకారపు నాగరాజు, రఘునందన్, మాజీ ప్రజాప్రతినిధులు, తదితర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### దోమల నివారణ పట్ల

### అవగాహన ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, మే 30 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో జిఎచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాలమేరకు శుక్రవారం పైలెట్ ప్రోగ్రాంలో భాగంగా కూకట్ పల్లి సర్కిల్ లో ఉన్న మూడు ఏఎల్ ఓ యూనిట్ల సిబ్బందితో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో దోమల నివారణ పట్ల ప్రజలలో అవగాహన వచ్చేందుకు ర్యాలీ నిర్వహించడం నిర్వహించారు. ఈ ర్యాలీ కి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని, ఎంటమాలజీ ఎ.ఇ తేజశ్రీ, సిబ్బందితో కలిసి ప్లకార్డులు పట్టుకుని పాదయాత్ర చేస్తూ పర్యటించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుంతలలో, డ్రమ్ములలో నిల్వఉన్న నీటిలో దోమల మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిల్వ ఉన్న నీటిలోనే లార్వా పెరిగి దోమల వ్యాప్తి జరిగి, విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంది కావున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మన ఇంటి పరిసరాలలో గుంతలు, కూలర్స్, పూల కుండీలు, డ్రమ్ములు, టైర్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ బకెట్లు, మట్టి కుండలు, బిల్డింగ్ పైన ఉండే సింటెక్సులు, సిమెంటు గోళాలు మొదలగు వాటిలో నిల్వఉన్న నీటిని వారానికి ఒకసారైనా తొలగించాలని అన్నారు. దోమలు గుడ్లు పెట్టి గుడ్డు నుండి దోమగా రూపాంతరం చెందడానికి వారం రోజుల సమయం పడుతుంది. కాబట్టి ఈ వారం రోజుల లోపల ఆ దోమ యొక్క కాలా చక్రాన్ని మనం బ్రేక్ చేసి, దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చు కాబట్టి ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ నీటి నిల్వలను తొలగించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికి వెళ్లి నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలజీ సిబ్బందికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కార్పొరేటర్ తెలియజేశారు. దోమ కాటు ద్వారా మనకి డెంగ్యూ జ్వరం, మలేరియా జ్వరం, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రజలందరూ మీ కాలనీకి వచ్చే ఎంటమాలజీ సిబ్బందికి సహకరించి వారిచ్చే సూచనలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జి.రవి, సి హెచ్. భాస్కర్, యాదగిరి, రాజుగౌడ్, ఎంటమాలజి సూపర్వైజర్లు డి.నరసింహులు, సి హెచ్. నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన సేవాదళ్ శిక్షణ ముగింపు ర్యాలీని జయప్రదం చేద్దాం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య




**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** జన సేవాదళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ ముగింపు ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో మే 26న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ శిక్షణా తరగతులను ప్రారంభం చేశారని శనివారం నాడు శిక్షణ పొందుతున్న జనసేవ కార్యకర్తల బహిరంగ సభతో ర్యాలీ నిర్వహించి ముగింపు ఉంటుందని సిపిఐ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జంగయ్య పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం రబ్లింగం ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల కార్యదర్శి సత్తిరెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. చేవెళ్ల నియోజకవర్గంలో కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కావడానికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని ఈ జన సేవాదళ్ శిక్షణ క్యాంపు ఎంతో గాను దోహద పడిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చిన కమ్యూనిస్టుల దగ్గరికి ప్రజలు వస్తున్నారని మరి సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సిపిఐ నియోజకవర్గ పార్టీ పోరాడుతుందని ఆయన తెలిపారు ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో విస్తరించడానికి ఆయా సంఘాల నాయకులు ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ముక్బుల్, ఏటియుసి మండల అధ్యక్షుడు శివ, జిల్లా అధ్యక్షులు అంజయ్య మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

### - బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్



**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరిస్తే .. ప్రధాని మోదీ పాకిస్థాన్ తో యుద్ధం ఆపారని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం సరికాదని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేఖంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' దేశ రక్షణలో కీలక ఘట్టంగా నిలిచిందని, దీనిపై రేవంత్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం దేశ ప్రజలను అవమానించడమేనన్నారు. భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమే కాకుండా పాకిస్థాన్‌తో పాటు దేశ వ్యతిరేఖ శక్తులకు ఆయుధాన్ని అందించినట్లు అయ్యిందని మండిపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఈ విషయంపై ప్రతి భారతీయుడు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి దేశ భద్రతపై నిర్లక్ష్య వ్యాఖ్యలు చేయడం ఆయన బాధ్యతారాహిత్యాన్ని బయటపెడుతుందని మండిపడ్డారు. దేశ రక్షణలో మద్దతుగా నిలబడాల్సింది పోయి, దేశాన్ని విమర్శించడం ఆయన స్థాయికి తగదన్నారు. సైనికుల త్యాగాలను చిన్నచూపు చూడడం మానుకోవాలని హితవుపలికారు. ఈ వ్యాఖ్యల వల్ల తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో చెడ్డ తలంపు వస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రమేశ్ ముదిరాజ్, బొల్లు నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుంది

**-పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఏ.జయచంద్ర**



**హైదరాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) :** పొగాకు క్యాన్సర్‌కే కాదు, ఊపిరితిత్తులు, నోటి ఆరోగ్యానికి ముప్పు అని బంజారాహిల్స్ కేర్ హాస్పిటల్స్ సీనియర్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఏ.జయచంద్ర అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పొగాకు యువతను జీవితాంతం బంధించేస్తుందని అన్నారు. మే 31 ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన నినాదం 'అన్ మాస్కింగ్ ది అప్పీల్' దీని ద్వారా రుచికరమైన ఉత్పత్తులు, ఆకర్షణీయమైన ప్రకటనలతో పొగాకు పరిశ్రమ యువతను ఎలా లక్ష్యంగా చేస్తుందో బయట పెడుతోందన్నారు. దేశంలో 26 కోట్ల మంది పొగాకు వాడుతున్నారని, సంవత్సరానికి సుమారు 13 లక్షల మంది దీని వలన మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి యువతను పొగాకు నుండి రక్షించాలన్నారు.

## వరల్డ్ నో టొబాకో డే-25 ఆరోగ్య అవగాహన సదస్సు



**హైదరాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) :** పొగాకు వ్యసనం నుండి యువతను, సమాజాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. 'వరల్డ్ నో టొబాకో డే-2025' సందర్భంగా బ్లిస్ బర్గ్ ఫ్యూచర్ ఆఫ్ హొప్, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓ హొటల్‌లో జాతీయ స్థాయి ఆరోగ్య అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా, డాక్టర్ వినయ్ సరికొండ విశిష్ట అతిథిగా, పలువురు ప్రముఖ వైద్య నిపుణులు, సామాజిక వేత్తలు పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినయ్ సరికొండ, ఇంటలెక్చువల్ ఫోరం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రమాదేవి, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ అడ్వైజర్ హేమంత్ బత్తుల, మేధావులు, సాఫ్ట్వేర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన గోపాల్ రెడ్డి



**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన వార్డుకు విచ్చేసిన చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ను గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. గ్రామంలోని పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**-రైతుల సమస్యలు తెలుసుకున్న కలెక్టర్**

**-పంటల సాగుకు రైతులకు కలెక్టర్ సూచనలు**

**-పత్తి పంట దిగుబడి పై కలెక్టర్ ఆరా**



**నాగర్ కుర్నూల్, మే 30ప్రజా జ్యోతి** రైతులు లాభదాయక పంటలవైపు ద్రుష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ రైతులకు సూచనలు చేశారు.ముందస్తు రుతుపవనాలు రావాడంతో వ్యవసాయ పనులను ప్రారంభించిన రైతుల,పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శుక్రవారం నాగర్ కర్నూల్,వ్యవసాయ క్లస్టర్ పరిధిలో దేశీ ఇటిక్యాల గ్రామంలో రైతు రమేష్ రెడ్డి తన 5 ఎకరాల పొలంలో కొనసాగుతున్న పత్తి విత్తనాలు నాటుతున్న వ్యవసాయ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల నుండి పంట దిగుబడి,సాగుకు వినియోగిస్తున్న పత్తి విత్తనాల రకము, విత్తనాలు,మందుల కొనుగోలు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఎకరానికి పండిస్తున్న పంట దిగుబడి లాభదాయకంగా సాగాలంటే వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన సలహాలు సూచనలను తీసుకోవాలని,రైతులకు తమ పంటలను లాభదాయకంగా ఎలా సాగు చేయాలి అనే వ్యవసాయ మెలకువలను పాటించడంతోపాటు అధికంగా క్రిమిసంహారక మందులు వాడకూడదని వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ లాభదాయకంగా పంట దిగుబడిని సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు.పత్తి పంటతోపాటు లాభదాయక పంటలు,ఆయిల్ ఫామ్ పంట సాగు తో పాటు హార్టికల్చర్ పంటలను కూడా సాగు చేయాలని, ఆయిల్ ఫామ్,పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని కొనుగోలు కూడా రైతు పొలం దగ్గరికి వచ్చి చేస్తుందని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతు రమేష్ రెడ్డి గత సంవత్సరం పండించిన పత్తి పంట దిగుబడిని జిల్లా కలెక్టర్ కు తెలుపుతూ ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని,వ్యవసాయ పనులకు అయిన ఖర్చులకు మినహాయిస్తే 50% లాభం వచ్చిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు.

జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్,ఏ.డి పూర్ణచంద్రారెడ్డి,మండల వ్యవసాయ అధికారి రాజు,రైతులు కృష్ణారెడ్డి బాల్రెడ్డి నిరంజన్ తదితరులు ఉన్నారు





# ఆశీర్వాద్ మల్టిగ్రెయిన్స్ హ్యాపీ టమ్మీ సర్వే నివేదిక విడుదల

**హైదరాబాద్, మే 30 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ జీర్ణక్రియ దినోత్సవం సందర్భంగా ఆశీర్వాద్ హ్యాపీ టమ్మీ ప్లాట్ ఫాం 8 లక్షలకు పైగా ప్రజలు అందించిన జవాబులు ఆధారంగా దేశపు జీర్ణశక్తి ఆరోగ్యం గురించి అవగాహనా విశ్లేషణను విడుదల చేసింది. ఫలితాల్లో ఫైబర్ మీటర్ నుండి 1.27 లక్షల మంది, డైజెస్టివ్ కోషియెంట్ ఆన్ హ్యాపీ టమ్మీ నుండి 7.4 లక్షలకు పైగాహౌస్పాండెంట్స్ ఇచ్చిన జవాబులు ఉన్నాయి. ఆశీర్వాద్ హ్యాపీ టమ్మీ అనగా మల్టిగ్రెయిన్స్ తో ఆశీర్వాద్ధ ఆటా అందించే ఆన్ లైన్ ప్లాట్ ఫాం. ఇది జీర్ణశక్తి ఆరోగ్యం, ఫైబర్ తీసుకోవడంపై దృష్టి కేంద్రీకరించిన సమగ్రమైన గైడ్ గా పని చేస్తుంది. సర్వేకి ప్రతిస్పందించిన 70 శాతం మంది భారతీయులు సిఫారసు చేసిన రోజూవారీ ఫైబర్ ను తీసుకోవడం లేదని ఫైబర్ మీటర్ నివేదిక వెల్లడించింది. 64 శాతం మంది మగవారితో పోల్చినప్పుడు ఈ అంతరం మహిళల్లో అధికంగాహౌ74 శాతం మందిలో ఉందని.హౌజీర్ణశక్తి ఆరోగ్యానికి ముఖ్యమైన అంశాన్ని చాలామంది ప్రజలు కోల్పోతున్నారని ఇది సూచిస్తోంది.హౌఫైబర్ తక్కువగా తీసుకోవడం వలన సాధారణ జీర్ణ క్రియ సమస్యలైన మలబద్ధకం, దీర్ఘకాల పరిస్థితులైన ఊబకాయం, టైప్ 2 డయాబిటీస్, హృద్రోగ సంబంధ వ్యాధులతో సంబంధం ఉందని పరిశోధన తెలియచేస్తోంది. జీర్ణశక్తి ఆరోగ్యం యొక్క ప్రాధాన్యతను తెలియచేస్తూ చెన్నైలోని ఎస్ఆర్ఎం ఇన్స్టిట్యూట్స్ ఫర్ మెడికల్ సైన్స్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ విభాగ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్

డాక్టర్ బిఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో దీర్ఘకాలిక వ్యాధుల యొక్క అభివృద్ధి కొనసాగింపు పరిస్థితిలో జీర్ణశక్తి వ్యవస్థ యొక్క కీలకమైన బాధ్యత, పేగుల మైక్రోబయోటలుహౌ ఇప్పుడు బాగా ప్రశంశించ బడ్డాయన్నారు. పేగుల మైక్రోబయోటా భిన్నత్వం మద్దతు చేయడంలో, పూర్తి జీర్ణశక్తి ఆరోగ్యాన్నిహౌమెరుగు పరచడంలో ముఖ్యంగా తృణ ధాన్యాలు, మల్టిగ్రెయిన్ ఆధారాల నుండి ఆహారపు ఫైబర్ యొక్క బాధ్యతను శాస్త్రీయ విజ్ఞానం నిరంతరంగా నిరూపిస్తోందని అన్నారు. ప్రపంచ జీర్ణశక్తి ఆరోగ్యం దినోత్సవం 2025 సందర్భంగా, నౌరిష్ టు ఫ్లరిష్ ఇతివృత్తంతో పోషకాహారం లోపం, అంటు వ్యాధులు కాని వ్యాధుల యొక్క రెండు భారాలను పరిష్కరించడానికి నివారణా ఆరోగ్య వ్యూహాలు యొక్క మూలస్థంభంగా ఫైబర్ సమృద్ధి గల ఆహారాలను ప్రోత్సహించడం అనివార్యమైందని చెప్పారు. ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ విభాగ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అనుజ్ రస్తగి మాట్లాడుతూ ఫైబర్ మన జీర్ణశక్తి ఆరోగ్యానికి పునాది స్థంభం అయినప్పటికీ చాలామంది తమ రోజూవారీ ఆహారంలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని, జీర్ణశక్తి వ్యవస్థకు సర్వ రోగ నివారిణిగా పనిచేసేహౌఫైబర్ బాధ్యతనుహౌచాలామంది తక్కువ అంచనా వేస్తున్నారన్నారు. భారత దేశపు ఆహారాల్లో తీవ్రమైన ఫైబర్ లోపం ఉందని సర్వే ప్రదర్శించిందని వివరించారు.

# ఎస్. సి విద్యార్థులకు

# 1, 5 వ తరగతి లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్ నగర్ మే 30 ( ప్రజా జ్యోతి ప్రతినిధి )**

2025-26 విద్యా సంవత్సరమునకు గాను జిల్లాలోని అర్హులైన యస్.సి. విద్యార్థిని విద్యార్థులనుండి బెస్ట్ అవేలబుల్ స్కూల్స్ యందు 1వ తరగతి(డే స్కాలర్) మరియు 5 వ తరగతి (రెసిడెన్షియల్) లలో ప్రవేశాములకై షెడ్యుల్డు కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని ఎస్ సి డెవలప్ మెంట్ కార్పొరేషన్ శుక్ర వారం ఒక ప్రకటనలో వెల్లడించింది. విద్యార్థులు మహబూబునగర్ జిల్లాకు చెందిన వారై ఉండవలెను. తల్లి తండ్రుల వార్షిక ఆదాయము పట్టణ ప్రాంతాలవారికి రూ.2.00 లక్షలు మరియు గ్రామీణ ప్రాంతాలవారికి రూ.1.50లక్షలకు మించని వారై ఉండవలెను. దరఖాస్తు ఫారము సమర్పించునపుడు దిగువ చూపిన దృవపత్రములు జతపరచి తేది:16.06.2025 లోగా అన్ని కార్యాలయ పనిదినములలో ఉప

సంచాలకులు (షె.కు. అభివృద్ధి శాఖ), మహబూబునగర్ జిల్లా వారి కార్యాలయమునందు సమర్పించవలెను. అలాగే ప్రతి కుటుంబము నుండి ఒక్కరికి మాత్రమె అర్హత కలదు. 1వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు కులము, ఆదాయము,స్థానిక/రెసిడెన్స్ తదితర ధ్రువ పత్రములు మీ సేవా నుండి పొందినవి, పుట్టిన తేది సర్టిఫికేటు(01.06.2019 నుండి 31.05.2020 ల మధ్య జన్మించినవారై ఉండవలెను)రెవెన్యు / మున్సిపల్ అథారిటీ ద్వారా జారి చేసినది, ఆధార్, రేషన్ కార్డు ప్రతులు గజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసినవి, విద్యార్థి (2) పాస్పోర్టు సైజు ఫొటోలతో కలిపి సమర్పించవలెను.

మరియు 5 వ తరగతిలో ప్రవేశముకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కులము, ఆదాయము,స్థానిక/రెసిడెన్స్ తదితర ధ్రువ పత్రములు ధ్రువ పత్రములు మీ సేవా నుండి పొందినవి, 4వ తరగతి పాసైన బోనఫైడు సర్టిఫికేటు (ఒరిజినల్) పాఠశాల ప్రధానాచార్యుడు జారి చేసినది,ఆధార్, రేషన్ కార్డు ప్రతులు గజిటెడ్ అధికారిచే అట్టెస్ట్ చేసినవి, విద్యార్థి (2) పాస్పోర్టు సైజు ఫొటోలతో కలిపి సమర్పించవలెను. ఇతర సమాచారము మరియు దరఖాస్తు ఫారము కొరకు ఉప కార్యాలయమునందు సంప్రదించవలెను.

# మనసున్న మహానేత

### పేదింటి ఆడపిల్ల పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేసిన

### మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె మానిక్ రెడ్డి

**బషీరాబాద్ మే 30 ప్రజా జ్యోతి**



భావితరాలకు మన సనాతన ధర్మం తెలియపరచడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవడమే లక్ష్యంగా మనసున్న మహానేత బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన బషీరాబాద్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె మాణిక్ రెడ్డి నిరుపేద కుటుంబాలు ఎవరైతే ఉంటారో వారికి పది సంవత్సరాల నుండి పెళ్లిళ్లకు తనవంతుగా సుమారుగా 50 పుస్తె మెట్టలు అందజేయడం జరిగింది. శుక్రవారం రోజు జీవన్గి గ్రామానికి చెందిన కొనింఢ్ల హనుమప్ప కూతురు వివాహానికి అవసరమైన పుస్తెమెట్టలను మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కె,మానిక్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు ఆనందం శాలువాతో సన్మానించి స్వీట్స్ తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వైద్యశాల సీజ్

### - ప్రజా వైద్యశాలను తనిఖీ చేసిన వైద్య బృందం

### - అందుబాటులో లేని వైద్య సిబ్బంది





**చేవెళ్ల మే 30(ప్రజా జ్యోతి):**

డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రజా వైద్యశాలలో వ్యక్తి మృతి చెందిన విషయం విధితమే. ఈ ఘటనలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించారు. జిల్లా వైద్య అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రాధిక స్థానిక వైద్య బృందంతో ప్రజా వైద్యశాలను సందర్శించారు. అక్కడ డాక్టర్లు గాని వైద్య సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆస్పత్రి యజమానికి ఫోన్ చేశారు. అయినా ఫోన్ కు స్పందించకపోవడంతో ఆసుపత్రిని సీజ్ చేశారు. ఇది ఇలా ఉండగా మృతికి గల కారణాలను వైద్యశాఖ అధికారులు నిర్ధారించలేకపోయారు. ఆస్పత్రిలో వైద్యం చేశారా డాక్టర్ స్థానికుడా లేక ఇతర ఆస్పత్రి నుంచి వచ్చి ఆపరేషన్ చేశారా ఆసుపత్రిలో సరైన యంత్ర పరికరాలు ఉన్నాయా లేవా అనే అంశాలకు సంబంధించి ఎలాంటి విచారణ జరగలేదు. మృతుని కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇలాంటి విచారణ చేపట్టడంలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చేవెళ్లలో అనుమతులు లేని ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు, మెడికల్ షాపులను తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కొనసాగుతున్న వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆస్పత్రి వేలవేల

కళ్లెంల నర్సింలు మృతి ఘటనతో ప్రజా వైద్యశాల ఆసుపత్రి ఖాళీ అయింది. నిత్యం పేషంట్లతో కిటకిటలాడే ఈ వైద్యశాల వైద్య సిబ్బంది రోగులు లేక వేలవేల పోయింది.

## ప్రతి గ్రామంలో టిడిపి జెండా ఎగరవేస్తాం

### మహానాడు లో ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లేష్ గౌడ్





**కొల్చారం (ప్రజాజ్యోతి) :**

మెదక్ జిల్లా లో టీడీపీ కి పూర్వ వైభవం తీసుకొస్తామని కొల్చారం మండలం సంగయ్యపేట గ్రామానికి చెందిన మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం టిడిపి పార్టీ అధ్యక్షులు బక్కని నర్సింలు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్, సిద్దిపేట నియోజక వర్గం ఇంచార్జి పాశికంటి సత్యనారాయణ, గజ్వేల్ ఇంచార్జ్ అశోక్ గుప్తా, మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మహానాడు ముగింపు సందర్భంగా మెదక్ పార్లమెంట్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎండబెట్ల మల్లేశం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం రెండు కన్నుల వంటివని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో తెలియజేశారన్నారు. ఆనాటి మా నాయకుడి పాలనలో పటేల్ పట్వారి వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త ను ఉన్నత పదవులను అప్పజెప్పి పార్టీ బలోపేతానికి వెన్నంటూ ఉండి ప్రోత్సహిస్తూ అహంకారం అనే పదానికి టిడిపి పార్టీలో స్థానం లేదని నిరంతరం ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో చంద్రబాబు నాయకత్వంలో తెలంగాణాలో టీడీపీ పూర్వవైభవం తీసుకురావడానికి మావంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మహిళా మండల నూతన అధ్యక్షురాలుగా తలారి మానస, మండల ఉపాధ్యక్షులు మల్లేశం, మండల కార్యదర్శి రామస్వామి గౌడ్, సత్యం, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి..!

### స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలి

### కాంగ్రెస్ నాయకుడు రవీందర్ గౌడ్



**నందిగామ, మే 30 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు వెళ్లాలని అలాగే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవపేట్ రవీందర్ గౌడ్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పథకాలాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రతినిత్యం ప్రజల మధ్యలో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

## మహిళలకు అండగా షీ టీం పోలీసులు




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని పసుపుల శ్రీ గురుదత్త దేవాలయం వద్ద జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు మహిళలకు షి టీమ్ పోలీసులు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు విద్యార్థులు ఎవరైనా వేధింపులకు గురైన మానసికంగా శారీరకంగా బాధపెట్టిన ధైర్యంగా నారాయణపేట షి టీమ్ పోలీసులకు 8712670398 కి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తుల పై జట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆసులకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి ఇవ్వాలని షి టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు


**ఎస్సై ప్రవీణ్ రెడ్డి**



**అల్లాదుర్గం మే 30 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం.. ఫర్టిలైజర్ సీడ్స్, షాపుల్లో కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజేష్ లు హెచ్చరించారు. ఈ సందర్భంగా శుక్రవారం అల్లాదుర్గంలోని శ్రీ వీరభద్ర ట్రేడర్స్, జై భవాని ఫర్టిలైజర్ దుకాణాలలో క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి దుకాణదారుడు స్టాక్ రిజిస్టర్లు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ప్రతి దానికి సంబంధిత ధ్రువపత్రం ఉండాలని సూచించారు. స్టాక్ బోర్డ్, రిజిస్టర్స్, ఇన్వాయిస్ బిల్లులు తప్పనిసరిగా షాపుల్లో ఉంచాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలని కోరారు. లైసెన్స్ కలిగిన షాపుల్లో మాత్రమే రైతులు ఎరువులు విత్తనాలు కొనాలని వారు పేర్కొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 31**

మండల పరిధి మూట్రాజ్ పల్లి లో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా మహోత్సవం కొనసాగింది.

వేద పండితులు రామకృష్ణ శర్మ ,మనోజ్ శర్మ ,నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రెండవ రోజు ఉదయం విఘ్నేశ్వర పూజ , మంటపారాధన, ఆదావాస హెూమము ,మహస్ర వనము, ఆదివాస హెూమము, ఫలా ,పుష్ప ,శమ్య ధాన్యాదివాసం, తీర్థ ప్రసాద వితరణ చేశారు.

31 శనివారము మంటపారాధన, ఆదివాస హెూమములు, ఉద్వాసం, యంత్రస్థాపన, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట ,నేత్రోన్మీలనం, మహాబలి నివేదన, క్షేత్రపాలక సహిత అష్టదిక్పాల బలి, పూర్ణాహుతి ఆశీర్వచనం, ఆచార్యాది ఋత్విక్ సన్మానం తీర్థ ప్రసాద వితరణ. తదితర కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ ప్రతిష్ట మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు మరో రెండు రోజులు నిర్వహించే ఉత్సవ కార్యక్రమాలకు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తన ధన, మన, శ్రమ రూపంలో సహకారం చేసి భగవంతుని కృపకు పాత్రులు కావాలని ముట్రాజ్ పల్లి గ్రామ పెద్దలు ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# రాజీవ్ యువ వికాసం రుణాలుమంజూరి పత్రాలు సిద్ధం చేయాలి

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగం పూర్తి చేయాలి**

**-వర్షాలతో, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**-ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి**

**-ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ దరఖాస్తులు పరిశీలించాలి**

**విత్తనాల కొరత లేకుండా చూడాలి**

**-అధికారులు హెడ్ క్వార్టర్ విడిచి వెల్లో ద్దు**

**ω జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి , మే 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోకి వ్యవసాయశాఖ ,రెవెన్యూ శాఖ ,పంచాయతీ రాజ్ శాఖ , వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం 50 నుండి ఒక లక్ష రూపాయల రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరు ఫైనల్ లిస్ట్ ఏం పి డి ఓ లు జిల్లా కార్యాలయలకు వెంటనే పంపించాలని ఆదేశించారు . జూన్ 2 న ప్రొసీడింగ్స్ అందించడం జరుగుతుందని , బ్యాంకర్ , రాజీవ్ యువ వికాస్ రుణాలు మంజూరు సహకరించాలని అన్నారు . జూన్ మాసంలో రావలసిన వర్షాలు పది రోజులు ముందుగానే వచ్చాయనీ అందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ ముందు జాగ్రత్తలు తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ సీడ్ స్టాకు పెట్టాలన్నారు. టాస్కోఫర్స్ తనిఖీలు చేసి ఎంఏఓ, ఏఈఓ లు, రైతులకు కావలసిన సమాచారం అందించాలన్నారు. దాదాపు పది సంవత్సరాలు తరువాత ముందుగా ఋతుపవనాలు వచ్చాయన్నారు. విత్తనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి, పచ్చిరొట్ట విత్తనాల కొరత లేదనీ తెలిపారు ,వర్షాలకు పంట నష్టం అంచనా వేసి రిపోర్టు అందించాలనీ ఆదేశించారు. ఉద్యాన ఉద్యానవన శాఖ ఆయిల్ ఫామ్ లో పంటలను రైతులను ప్రోత్సహించాలన్నారు. జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక,విత్తనాలు ,ఎరువుల లభ్యత పై వివరాలు అడిగితెలుసుకున్నారు . టాస్క్ ఫోర్స్ టీమ్ ను సిద్ధం చేయాలి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలనీ సూచించారు.

విద్యుత్ శాఖ అధికారులు రాపిడ్ రెస్పాన్స్ వాహనాలను సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్ పట్టణాలు, గ్రామాలలో ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టి, వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖల సమన్వయం తో శానిటేషన్ పనులు చేపట్టాలనీ పేర్కొన్నారు.పంచాయతీరాజ్ శాఖ నీటి సమస్య లేకుండా చూడాలనీ, వాటర్ పరీక్షలు చేపట్టాలి క్లోరినేషన్ చేయాలి, వాటర్ ట్యాంకుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లాలి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలనీ పేర్కొన్నారు. ఆరోగ్య రక్షణ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి డెంగు మలేరియా కిట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. నీటి నిల్వ లేకుండా ఇంటింటి సర్వే చేయాలి వారికి అవగాహన కల్పించాలి ఇంటింటికి తిరిగి రికార్డు మెయిన్టెనెన్స్ చేయాలనీ పేర్కొన్నారు. ఇళ్ల మధ్య నీటి నిల్వలు లేకుండా అవగాహన చర్యలు చేపట్టాలనీ ,కాచి వడగట్టిన నీళ్లు

తాగేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు . డ్రై డే ఫ్రైడే నిర్వహించడమే కాకుండా ప్రతిరోజు ఫ్రైడే గా నిర్వహించాలని , వసతి గృహాలలో , పాఠశాలల ప్రాంగణాల్లో చెత్త లేకుండా శుభ్రం చేయాలి గ్రౌండ్ శుభ్రం చేయాలన్నారు. వాటర్ ట్యాంక్ వద్ద క్లోరిన్ చేయాలి డాక్టర్లకు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలి. అధికారులు హెడ్ క్వార్టర్ విడిచి వెల్లోద్దన్నారు. వర్షాకాలంలో పురాతన భవనాలను ముందుగానే గుర్తించి,ప్రమాదములు జరగకుండా ముందుగానే చర్యలు చేపట్టాలన్నారు . అగ్నిమాపక శాఖ రిస్క్ టీమ్లను లైఫ్ జాకెట్ లను ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్లను సిద్ధం చేయాలనీ ఆదేశించారు . పై రాష్ట్రాల్లో కురిసిన వర్షాల వలన, వరద తాకిడి వలన లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లు భవనాల శాఖ లోతట్టు కాలనీలను గుర్తించాలి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలకు పూర్తిగా నిండే చెరువులు కుంటలు వివరాలు అందించాలన్నారు. ప్రజావాణి పెండింగ్, సీఎం ప్రజావాణి పెండింగ్ త్వరగా పరిష్కరించాలన్నారు, మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కమ్యూనిటీ టాయిలెట్స్ కు, వేస్ట్ మేనేజ్మెంట్ కు స్థల సేకరణ చేపట్టాలనీ , వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ లలో మొక్కలు నాటాలి. బండ్ ప్లాంటేషన్కు మొక్కలను సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , సంబంధిత జిల్లా అధికారులు, మునిసిపల్ అధికారులు .,రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# మా భూములను లాక్కొని నష్టపరిహారం ఇవ్వలేదు

**-జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసిన బైపాస్ రోడ్డు బాధితులు**

**-నష్టపరియం చెల్లించకపోతే ఆందోళన చేస్తాం**

**-సిపిఎం ప్రజాసంఘాలు**



**తాండూర్ మే 30ప్రజా జ్యోతి :-**

తాండూర్ పట్టణ శివారు ప్రాంతాల నుండి ఏర్పాటు చేయనున్న బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం పదేళ్ల క్రితం ప్రజల నుండి ప్రభుత్వం వ్యవసాయ భూములతో పాటు, ఇంటి స్థలాలు తీసుకుందని చెప్పారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు ఇంటి స్థలాలు కోల్పోవడంతో ప్రభుత్వం అట్టి బాధితులకు నష్టపరిహారం చెల్లించకుండా కాలయాపన చేసిందని విమర్శించారు. శుక్రవారం రోజు వికారాబాద్ జాయింట్ కలెక్టర్ లింగ్యానాయక్ ను సిపిఎం ప్రజాసంఘాల



ఆధ్వర్యంలో కలిసిన బాధ్యత కుటుంబాలు వినతి పత్రం అందజేశారు.తాండూర్ డివిజన్ పరిధిలోని తాండూర్, యాలాల, తాండూర్ పట్టణం కు చెందిన ప్రజలు బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు ఇంటి స్థలాలు నష్టపోయారని గుర్తు చేశారు. బైపాస్ రోడ్ లో భూములు కోల్పోయిన వారిలో యాలాల మండలం కోకాట్, తాండూర్ మండలం అంతారం, చెంగోల్, తాండూర్ పట్టణ శివారులో ఇంటి స్థలాలు తీసుకున్న బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా అన్యాయం చేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇంటి స్థలాలు కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప, జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, ఎస్సీ, ఎస్సీ మైనారిటీ హక్కుల పోరాట సంఘం అధ్యక్షులు కె చంద్రయ్య, ఎస్ శ్రీనివాస్, సీవీ రమేష్,శ్రీనివాస్,బాల్ రెడ్డి, శివ,విష్ణు, శేఖర్, వెంకటమ్మ, రాజు,నర్సింలు, వెంకటేష్,అశోక్, అనంతమ్మ శేఖర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్లుతో కూడిన వినతి పత్రంను కలెక్టర్ కి అందజేత

**మెమొరండంను నరసింహులు,టి పద్మ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి**



గద్వాల (ప్రజాజ్యోతి) 2025 మే 30:

గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోజెఏసి మెమోరాండంను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి,యం,సంతోష్ కి అడిషనల్ కలెక్టర్ కి సమర్పించడం జరిగింది.జి,నరసింహులు తెలంగాణ ఉద్యమ పోరాట త్యాగాల చరిత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం1967 నుండి 1968 లోగా మొదలైన ముల్కి ఉద్యమం నుండి 2014 వరకు సాగిన పోరాటాల ఫలితంగా సిద్ధించింది. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో యువ కిశోరాలు 369 మంది మరియు మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా వీరులు అమరులైనారు.ఈ అమరుల ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిద్రరమైపోయినాయి. ఆర్థికంగా,ఆరోగ్యంగా, వృత్తిపరంగా, నష్టపోయినారు.కావున ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది కావున మా డిమాండ్స్ నెరవేరుస్తారని ఆకాంక్షిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం.

మా ""డిమాండ్లు""

1,తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలి

2,తెలంగాణ ఉద్యమకారులకు 2500 గజాల ఇంటి స్థలముతో పాటు నాలుగు గదులు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

3,తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30,000 రూపాయలు గౌరవేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి

4,మలిదశలో అమరులైన 1200 మంది లో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా మిగిలిన కుటుంబాలకు 10 లక్షలు నగాలు ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలి తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

5,అమరవీరుల సాంస్కృతి వనం ను 100 ఎకరాలల్లో ఏర్పాటు చేయాలి

6,ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి

7,తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలి



8,ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారు

9,ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగులలో రాజకీయాలలో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలి

10,ఉద్యమకారులు ఆర్థికంగా,మానసికంగా, అన్ని రకాలుగా నష్టపోయి చేసుకునే వృత్తులు, పనులు పోయినాయి. కనుక వారికి 50 శాతం సబ్సిడీతో కూడిన ఒక కోటి రూపాయల వ్యాపారం నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలి.

11,తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగం,ఉపాధి,అవకాశాలు కల్పించాలి. సాంస్కృతిక పాలసీని ప్రకటించాలి.

12,తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలి.

13,ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.ఈ కార్యక్రమంలో టి,పద్మ జేఏసీ ప్రధాన కార్యదర్శి ప్రసన్న జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాతో మెరుగైన ఫలితాలు

**బి రైతులకు అవగాహన కార్యక్రమం**



కొడిపల్లి ప్రజా జ్యోతి మే 31

రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని , సమగ్ర సస్యరక్షణతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా ప్రతాప్ రెడ్డి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ బస్వారాజ్ ,నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రీసోర్స్ శాస్త్రవేత్త డాక్టర్ ప్రనూష కొడిపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పుణ్యవతి అన్నారు.

వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా వివిధ ఐ సి ఏ ఆర్ శాస్త్రవేత్తలు మెదక్ జిల్లా కొడిపల్లి మండలంలోని తునికీ గ్రామంలో శుక్రవారం పర్యటించి రైతులకు వానాకాలం పంటలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ...రైతులకు నేల యొక్క ఆరోగ్యం, మట్టి నమూనా సేకరణ , మట్టి పరీక్షల వలన కలిగే లాభాలు క్లుప్తంగా వివరించారు. అలాగే వరి పంటలలో అధిక దిగుబడినిచ్చే సన్న ,దొడ్డ వరి రకాలను సూచించడం జరిగింది.పంటలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్యరక్షణ పద్ధతుల ద్వారా రైతులకు కలిగే లాభాల గురించి వివరించారు. అలాగే ప్రకృతి , సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది , రైతులకు ఎఫ్ పీ ఓ స్థాపన వల్ల కలిగే లాభాల గురించి తెలిపారు. అలాగే వరిలో వాడే వివిధ యంత్రాలను అలాగే డ్రోన్ల ఉపయోగం వలన కలిగే లాభాల పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది రైతులు విత్తనాలు కొనే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కొడిపల్లి మండల ఏవో స్వప్న గారు, ఏఈఓ సౌజన్య రైతులు పాల్గొన్నారు.

## గర్భవతులలో రక్తహీనతను అరికట్టాలి

**-గర్భవతుల ప్రసవ ప్రణాళికను సిద్ధంచేయాలి**

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.వి.స్వరాజ్యలక్ష్మి**



నాగర్ కర్నూల్, మే 30 ప్రజా జ్యోతి

గర్భవతులకు 12 వారాల తర్వాత ప్రసవ ప్రణాళికను తయారుచేసి అమలు పరచాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆశ,నోడల్ పర్సన్స్ లకు కు సూచించారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేటరీలోని మినీ సమావేశ భవనంలో జిల్లా లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశ నోడల్ పర్సన్స్ కు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడంలో కుటుంబ సభ్యుల సహకారం సహకారం తీసుకోవాలన,గర్భవతులు ప్రతిరోజు ఐరన్ ఫోలిక్ మరియు కాల్షియం మాత్రలు కచ్చితంగా వేసుకునే విధంగా గర్భవతికి భర్తకు కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని, గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం వల్ల ముందస్తు ప్రసవాలు,గర్భ స్రావాలను,తక్కువ బరువుతో శిశుజననాలను అరికట్టవచ్చన్నారు. హైరిస్కు గర్భవతులను సురక్షిత మాతృత్వం పొందే వరకు వైద్యాధికారులు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆశ నోడల్ పర్సన్స్ కిసూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీకాకరణ అధికారి డా.రవికుమార్,ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్,రేనయ్య,మంగమ్మ, శివ కుమార్,కోట్లనిరంజన్,జిల్లాలోని ఆశ,నోడల్ పర్సన్ లు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో గుండెపోటు వచ్చి వ్యక్తి మృతి ..

సికింద్రాబాద్ /కంటోన్మెంట్ మే .30 (ప్రజా జ్యోతి )

మద్యం మత్తులో వచ్చిన ఓ వ్యక్తి గుండె పోటు తో మృతి చెందిన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ ముందువున్న బస్సు స్టాప్ లో చోటు చేసుకున్నది , ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపిన వివరాల ప్రకారం . ఓల్డ్ బోయినపల్లి షేర్ గల్లీ కి చెందిన మొహమ్మద్ ఆరిఫ్ వుద్దీన్ (43 ) గురువారం అర్ధరాత్రి సమయం లో గాంధీ ఐడియాలజీ సెంటర్ వద్ద తన స్నేహితులతో కలిసి బాగా మద్యం సేవించాడు ఈ క్రమం లో ఒకరితో ఒకరు గొడవకు దిగుతూ అర్ధరాత్రి అటుగా వచ్చే వాహనదారుల కు యిబంధి కలిగే విధముగా రోడ్లపైనే హల్చల్ చేస్తున్నారు అని గస్తీ నిరవహిస్తున్న పోలీసులకు వాహనదారులు సమాచారం అందించారు , దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు వారిని మందలించి అక్కడినుండి పంపించే ప్రయత్నాలు చేసారు, కానీ వారు వినిపించుకోకపోవడం తో పోలీసులు ముగ్గురిని ఆటోలో ఆరిఫ్ ను కానిస్టేబుల్ తన వాహనం పైన కూర్చుబెట్టి పోలీస్ స్టేషన్ కు తరలించే ప్రయత్నం చేశారు కానీ ఆరిఫ్ పోలిసు స్టేషన్ లోపలి రాకుండా పోలీస్ స్టేషన్ ముందువున్న బస్ స్టాప్ లో కూర్చున్నాడు . దీంతో మద్యంతో దిగిన తరువాత ఇంటికి వెళ్ళిపోతాడులే అనుకున్న పోలీసు వెనకాల ఆటోలో వస్తున్నవారికోసం వేచి చూస్తున్నాడు , ఇంతలో అర్ధరాత్రి ఒంటిగంటన్నర ప్రాంతం లో మద్యంమత్తులో వున్నా సదరు వ్యక్తి అపస్మారక స్థితిలో కి వెళ్లి క్రింద పడిపోయాడు , అనుమానం వచ్చిన పోలీసులు 108 అబుల్స్ ను పిలిపించి పరీక్షించారు, కానీ సదరు వ్యక్తి అపస్మారక స్థితిలోనే వున్నాడు దీంతో హుటాహుటిన అతనిని గాంధీ ఆసుపత్రికి తరలించగా అతను గుండెపోటు తో మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు , అయితే అతని తండ్రి నఫీజ్ వుద్దీన్ ను ఆరాతీయగా మొహమ్మద్ ఆరిఫ్ వుద్దీన్ కు గతం లో రెండుసార్లు గుండెపోటు వచ్చిందని తెలిపారు , దీంతో మూడవసారి గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించారు , ఐన పోలీసులు తమ విచారణ ఆపకుండా అర్ధరాత్రి నుండి తెల్లవారు జామున వరకు బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల ఏర్పాటు చేసిన అన్ని సీసీ కెమెరాలను అన్నికోణాలలో పరిశీలించారు ఈ క్రమం లో బస్ స్టాప్ లో మద్యం మత్తులో గుండెపోటు వచ్చి ఒక్కసారిగా నెలకొరిగినట్లు గుర్తించారు దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## భార్యను చంపిన భర్త



నాగర్ కర్నూల్, మే 30ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో దారుణం జరిగింది ఎస్.ఐ సతీశ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని గంట్రావుపల్లికి చెందిన గొల్ల నగేశ్ భార్య ఎల్లమ్మ (40)ను 25 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నాడు. ఇటీవల భార్యపై అనుమానం పెంచుకున్న భర్త గురువారం రాత్రి ఆమెతో గొడవపడి పదునైన ఆయుధంతో దాడి చేయడంతో మహిళ ఎల్లమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

:కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి

మద్దూర్ కొత్తపల్లి గుండుమాల్ మండలంలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణి

కొడంగల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందుతుంది:పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు




నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి మే30:
పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏనుముల తిరుపతి రెడ్డి అన్నారు.శుక్రవారం రోజు మద్దూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం అని అన్నారు.మద్దూర్ కొత్తపల్లి,గుండుమాల్ మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందినహాలబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ పథకం,మరియు ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పలు అభివృద్ధి పథకాలను అమలు చేస్తు ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాడా అధికారి వెంకట్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ గౌడ్, అర్ ఐ,అమరేంధర్, శ్రీనివాస్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు,కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ ముద్ది బీములు,మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి,తిరుపతి రెడ్డి,రమేష్ రెడ్డి,సి.చంద్రప్ప,అధికారులు పాల్గొన్నారు.

# ఉడుముల వేట

-నలుగురు అరెస్టు



నాగర్ కర్నూల్, మే 30 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల సమీపంలో ని అటవీ ప్రాంతంలో ఉడుములను వేటాడిన నలుగురిని శుక్రవారం పట్టుకున్నామని అటవీ శాఖ అధికారి ఈశ్వర్ తెలిపారు.వారి నుంచి తొమ్మిది ఉడుములను స్వాధీనం చేసుకుని అటవీ చట్టం సెక్షన్ల కింద నలుగురిపై కేసు నమోదు చేసి,కోర్టులో హాజరు పర్చినట్లు ఈశ్వర్ తెలిపారు.అటవీ జంతువులను వేటాడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు

# రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది

ఆయిల్ ఫామ్ పంట సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు

4 సంవత్సరాల వరకు ఎకరానికి 42 వేలు సబ్సిడీ

హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ కొనుగోలు చేస్తాం

ఆయిల్ ఫాం సాగు, విస్తరణపై రైతులకు అవగాహన సదస్సు

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మే 30 (ప్రజా జ్యోతి):
రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణ శివారులోని
పోతారం (ఎస్) శుభం గార్డెన్స్ లో శుక్రవారం ఆయిల్ ఫాం సాగు, విస్తరణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫాం సాగుపై దృష్టి సారించాలన్నారు. 5 ఎకరాలు ఉన్న వారు మీకు నచ్చిన పంట వేసుకోండి 5 ఎకరాల పైన ఉన్నవారు ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయిల్ ఫాం సాగు చేయండి అని ఆయిల్ ఫాం ద్వారా లాభాలు వస్తున్నాయని తెలిపారు. వరి, పత్తి, మామిడి, మిరప ఏ పంటలు వేసిన ఇబ్బందులు వస్తున్నాయన్నారు. ఇటీవల ఋతుపవనాలు ముందు వచ్చి మార్కెట్ యార్డులో పంట నష్టం, మామిడి పంటలు వడగండ్ల వానలు పడి పంట నష్టం జరిగిందని తెలిపారు. పత్తి, మొక్కజొన్న ప్రకృతి వైపరీత్యంలో అనేక పంటలు నష్టం జరుగుతున్నాయన్నారు. కొన్ని పంటలు దొంగలు, కోతుల బాధలు ఉన్నాయని ప్రకృతి వైపరీత్యాల్లో, దొంగలు, కోతుల బాధలు లేకుండా పంటలు రక్షించుకునే అంశంలో ఆయిల్ ఫాం ముందుంటుందని అన్నారు. 200 ఎకరాల్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్ ఫాం సాగు చేస్తున్నారన్నారు. మేము వ్యవసాయమే చేస్తున్నాం, బలవంతంగా ఆయిల్ ఫాం పెట్టమని చెప్పడం లేదని పెడితే లాభాలు ఉంటాయన్నారు. ఎకరాకు 42 వేలు సబ్సిడీ 4 సంవత్సరాల వరకు వస్తున్నాయని

నాలుగవ సంవత్సరం నుండి 60 వేల నుండి లక్షా యాభై వేల వరకు వస్తున్నాయన్నారు. ఆయిల్ ఫాం పండించిన తరువాత మార్కెటింగ్ ఇబ్బందులు లేవన్నారు. గత ప్రభుత్వం ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ తెస్తే మా ప్రభుత్వం దానిని పూర్తి చేసిందన్నారు. రైతులకు బాగు చేయాలనే మా ఎజెండా త్వరలోనే ఫ్యాక్టరీ





ప్రారంభం చేస్తాం, హుస్నాబాద్ కేంద్రంగా ఆయిల్ కొనుగోలు చేస్తాం అని తెలిపారు.రైతు ప్రభాకర్ రావు 20 ఎకరాల ఆయిల్ ఫాం వేసి ఆదర్శంగా నిలిచారన్నారు. మీకు పంట దిగుబడు ఎక్కువ వచ్చేలా చేస్తున్నాం, ఆయిల్ ఫాం క్వింటాలు కు 7 వేలకు పెంచాం అన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ రైతులకు మోటివేట్ చేయాలన్నారు. ఖమ్మం జిల్లాకు మించి మన దగ్గర ఆయిల్ ఫాం వేయాలి, ఆయిల్ ఫాం ఉత్పత్తి హుస్నాబాద్ కేంద్రంగా పెంచాలన్నారు. ఒకసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని ఆయిల్ ఫాం అత్యధికంగా దిగుమతి వస్తుందని ఆయిల్ ఫాంను ప్రోత్సహించాలన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా పంటలు వేయాలన్నారు. హుస్నాబాద్ మెట్ట ప్రాంతంలో ఆయిల్ ఫాం వేస్తే మంచి అవకాశం అని హుస్నాబాద్ ప్రాంత రైతులకు అండగా ఉందాం వ్యవసాయంలో రైతులను చైతన్యం చేద్దాం అన్నారు. మార్కెట్ యార్డులో 3 రోజుల పాటు యంత్రాల ప్రదర్శన, సాంకేతిక అవగాహన సదస్సు జరుగుతుందని ఈ అవకాశంలు ప్రాంత రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### గౌరవెల్లి కాలువలను త్వరలోనే పూర్తి చేస్తాం:

గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల కోసం భూసేకరణ జరుగుతుందని త్వరలోనే పూర్తి చేస్తాం అన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని, రైతుల పంటలకు సాగునీరు అందించే బాధ్యత నాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు, నూతన గృహప్రవేశాలకు హాజరైన బాసు హనుమంతు నాయుడు










గద్వాల (ప్రజా జ్యోతి)2025 మే 30:
శుక్రవారం గద్వాల నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగే వివాహ వేడుకలకు పెద్దల ఆహ్వానం మేరకు గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. మల్దకల్ మండల కేంద్రంలో నూతన గృహప్రవేశానికి తిమ్మప్ప ఆహ్వాన మేరకు నూతన గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు,చక్రధర్ రావు,డి.శేఖర్ నాయుడు, బిఆర్ఎస్ వెంకటేష్,వెంకటేశ్వర రెడ్డి,ఎస్.రాము నాయుడు,మద్దిలేటి,వెంకటేష్ నాయుడు,కిష్టప్ప,బాసు గోపాల్,కొళాయి భాస్కర్,పూడూరు అంజి,గోనుపాడు రాము,శ్రీకాంత్,తిమ్మప్ప,అంజి,జై.ఈరన్న,చాకలి శ్రీనివాసులు,కామేష్, అంజి తదితరులు ఉన్నారు.

# శ్రీశైలం,జూరాల జలాషయాలకు పెరిగిన వరద ప్రవాహం





నాగర్ కర్నూల్, మే 30ప్రజా జ్యోతి
శ్రీశైలం, జూరాల జలాషయాలకు వరద ప్రవాహం భారీగా పెరిగింది.ఎగువన కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులలోకి భారీగా వరద నీరు చేరుతుంది. సుంకేసుల,జూరాల ద్వారా 87,995 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాం వైపు వస్తోందని,గడచిన 24 గంటల వ్యవధిలో శ్రీశైలం జల విద్యుత్ కేంద్రంలో 12,713 క్యూసెక్కుల నీటిని ఉపయోగించి 3,338 మిలియన్ యూనిట్ల విద్యుత్ను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.డ్యాం నీటి మట్టం 885 అడుగులకు కాగా ప్రస్తుతం 818 అడుగులకు చేరింది.జూరాల ప్రాజెక్టు ఇన్ ఫ్లో

60 వేల క్యూసెక్కులు ఉండగా,స్పెల్ వే ద్వారా 20వేలు మరియు విద్యుత్ ఉత్పత్తికి 17 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు

# రామ మందిరం నిర్మాణం పనులకు భూమి పూజ

**-ఆలయ నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తా**

**-ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు మే 30 ప్రజా జ్యోతి:-**
తాండూరు పట్టణం ఇందిరా నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామ మందిర ఆలయానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తానని తాండూర్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. శుక్రవారం రోజు ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో శ్రీ బాలాజీ నర్సింగ్ హెూమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణ పరిధిలో జరుగుతున్న పునర్ నిర్మాణ పనులను అయన పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరులోనే పురాతన ఆలయాలలో శ్రీ రామ మందిరం ఎంతో ప్రఖ్యాతి గాంచిన నేను చెప్పారు. దేవాలయం పునర్ నిర్మాణం పనులను దేవాలయ కమిటీ సభ్యులు నిరంతరం పనిచేయడం చాలా సంతోషకరమన్నారు. ఆలయం నిర్మాణం కోసం తన వంతు అన్ని విధాలుగా సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, పట్లోళ్ళ నర్సింలు, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు రవిశిందే, బోయరాజు, బంటు వేణు గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ్ భాస్కర్ రెడ్డి, గని కార్మిక సొసైటీ చైర్మన్ ఎస్ పండరి, శ్రీనివాస్ గౌడ్, దేవాలయ కమిటి సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యేలు





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 30:**
మహబూబ్ నగర్ పట్టణం లో కొలువైన రేణుకా ఎల్లమ్మ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుక్రవారం నాడు దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి. జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్. టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి.మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్. తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో బాలుడు మృతి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):**
ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం మాగనూర్ మండలంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మాగనూరు మండలం మందిపల్ గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఇంటి గోడలకు నీరు పడుతూ ఉండడంతో అకస్మాత్తుగా కరెంట్ షాక్ గురై భాను ప్రసాద్ (13) అనే బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు: మందిపల్లి గ్రామానికి చెందిన గంప బలరాం నూతన ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని అయితే బలరాం తనయుడు భాను ప్రకాష్ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇంటి గోడలకు నీరు పడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు.

అయితే గంప బలరాంకు ఒక్కగాను ఒక కొడుకు అలాగే ఒక కూతురు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## పిడపర్తి రవికి చైర్మన్ పదవి ఇవ్వాలి




**నాగర్ కర్నూల్, మే 30ప్రజా జ్యోతి**
పిడపర్తి రవికి చైర్మన్ పదవి ఇవ్వాలని మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వంగూరు జయశంకర్ డిమాండ్ చేశారు.శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వి.జయశంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తున్న వారిలో పిడపర్తి రవి ముందు వరుసలో ఉన్నారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి పిడపర్తి రవికి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన రెడ్డి సేవా సంఘం



**నాగర్ కర్నూల్ మే 30( ప్రజా జ్యోతి ప్రతినిధి)**
నాగర్ కర్నూలు బల్మూర్ మండలం మాజీ ఎంపీపీ పధిర జంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని బల్మూర్ మండల రెడ్డి సేవా సంఘం నేతలు శు క్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం బల్మూర్ మండల అధ్యక్షుడు రుక్మారెడ్డి మాట్లాడుతూ జంగయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జంగయ్య సేవలను కొనియాడారు. ఆయన మృతి గ్రామంతో పాటు మండలానికి తీరని లోటని అన్నారు. జంగయ్య భార్య అనసూయమ్మ కుమారులు నిరంజన్, రవి, విష్ణు లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం నేతలు ప్రతాప్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,దామోదర్ రెడ్డి, బంధువులు బాలరాజు తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**చేర్యాల (కొమురవెళ్ళి) మే30( ప్రజాజ్యోతి):**
కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట గ్రామ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది.పాలమాకుకు చెందిన రంగు రాహుల్,గడ్డం అజయ్ ద్విచక్ర వాహనం పై కొమురవెల్లి దర్శనానికి వచ్చి తిరిగి పాలమాకులకు వెళుతుండగా మార్గమధ్యంలో కిష్టంపేట శివారుకి చేరుకోగానే వేచరేణి నుండి ఎదురుగా వస్తున్న అశోక్ లేలాండ్ ట్రాలీ ఆటో ఎదురుగా వచ్చి గుద్దడంతో స్కూటీపై ప్రయాణిస్తున్న రాహుల్, అజయ్ లు కింద పడిపోగా రాహుల్ వ్యక్తికి తలపై తీవ్రంగా గాయమవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు.గడ్డం అజయ్ కి కాలుకు గాయం కావడంతో హాసుపత్రి కి తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కొమురవెల్లి ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, మే 30 : (ప్రజాజ్యోతి)**
పరిగి పట్టణానికి చెందిన మనోహర్ వాళ్ళ అన్న అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాన్నీ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మనో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. వారితో పాటుగా పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

**-భారీగా తరలివచ్చిన భక్తులు - రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**-పోలీసు బందోబస్తు మధ్య రథోత్సవం, షిడే ఉత్సాహం**

**-భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసిన చైర్మన్ నవీన్ రెడ్డి**

**-దేవదాయశాఖ అధికారి శేఖర్ గౌడ్**



**తాండూరు మే 30 ప్రజా జ్యోతి :-**
తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులో కొలువు తీరిన శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు అంగరంగ అవైలభంగా జరిగాయి. జాతర ఉత్సవాలలో భాగంగా శు క్రవారం రోజు జరిగిన రథోత్సవం, షిడే ఉత్సవాలకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి అరవింద్ లింబవల్లి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఇలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృతంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ మాతకు ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవం షిడేఉత్సవాలను నిర్వహించేందుకు గాను దేవదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఓ వైపు భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో ఆలయ ప్రాంగణం తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండిగా పెట్టేందుకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులు రేణుక ఎల్లమ్మమాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రథోత్సవం, షీడే కార్యక్రమాన్ని ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించారు .జాతర ఉత్సవాలు మరో రెండు వారాలపాటు కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు చెప్పారు. జాతర ఉత్సవాలలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రంపల్లి రాందాస్,కోతి గోపాల్, అల్లాపూర్ గోపాల్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, జైదీప్ రెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.





## కొత్లాపూర్ ఎల్లమ్మ ను దర్శించుకున్న ఆర్ సి గౌడ్



**తాండూర్ మే 30 ప్రజా జ్యోతి :-**
తాండూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సి గౌడ్ ( చంద్రశేఖర్ గౌడ్) ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలలో చంద్రశేఖర్ గౌడ్ విజయలక్ష్మి దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా అమ్మవారి సన్నిధిలో మా పెళ్లి రోజు జరుపుకోవడంతో అమ్మవారి ఆశీస్సులు మాపై మెండుగా ఉంటాయని నమ్ముతున్నామన్నారు.

## సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



**చేర్యాల మే30(ప్రజాజ్యోతి) :**
ఈనెల 31న నేడు శనివారం పట్టణంలోని షాదీఖానలో జరిగే సీపీఐ చేర్యాల మండల 13వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ

శుక్రవారం పలు గ్రామాలలో సిపిఐ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం, చేర్యాల పాత నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని అనేక సమస్యలపై నేడు శనివారం జరిగే మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాట కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈమహాసభలకు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్. రాజారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు సిపిఐ నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి

**వైస్ చైర్మన్ చందర్ నాయక్**



**బషీరాబాద్ మే 30 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలో ఐకెపి ద్వారా చేస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి

వైస్ చైర్మన్ చందర్ నాయక్ సందర్శించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఏం చింతించవద్దని అన్నారు.వర్షం వచ్చి ఇబ్బంది పెట్టడం జరిగింది అయినా ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకు ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని తూకంలో మోసం చేయరాదని అక్కడున్న ఐకెపి అధికారులకు తెలియజేశారు. వర్షం వస్తే ధాన్యానికి తడవకుండా తాడిపత్రితో కప్పి పెట్టుకోవాలని అన్నారు. ఇప్పటివరకు కాశీం పూర్ కేంద్రం నుంచి 20వేల బస్తాల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరిగింది వర్షం పడకపోతే ఈ రెండు మూడు రోజుల్లో మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది సిసి రాములు, మంగమ్మ ఐకెపి సభ్యులు, లక్ష్మన్ ,బాలక్రిష్ణ గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల పట్టణ సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**చేర్యాల మే30(ప్రజాజ్యోతి):**
చేర్యాల పట్టణ సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని ఆపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల పట్టణ 11వ మహాసభ పట్టణంలోని

ఓ ఫంక్షన్ హాల్ లో జరుగగా ఈ సభకు సిపిఐ సీనియర్ నాయకులు అవుశర్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందె అశోక్ హాజరై మాట్లాడుతూ..

చేర్యాల పట్టణ పరిధిలో నెలకొన్న స్థానిక సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ పట్టణంలో పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

### చేర్యాల పట్టణ కమిటీ ఎన్నిక

పట్టణ కార్యదర్శిగా పొన్నబోయిన మమత సహాయ కార్యదర్శిగా సుంకోజు రజిత, కార్యవర్గ సభ్యులుగా కర్రె రవి, గోనె హరిప్రసాద్, ముద్దాల రాజు, గజ్జల సురేందర్, సీహెచ్ అశోక్, గోమారపు నర్సయ్య, తీగుల్ల కనకయ్య,

వెలుగల యాదగిరి, పోలబోయిన యాదగిరి, జోగిని రాజు, గడ్డి పరమేష్, నాగరాజు, రవి, మురళి, సిద్ధులు, రాకేష్, కిరణ్, ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య డివిజన్ నాయకులు జంగలి యాదగిరి,

అవుశర్ల కృష్ణ, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రభుత్వం, ప్రజల మధ్య వారధిలు

మొదటి పేజీ తరువాయి...

అకాడమీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పాత్రికేయులకు వివిధ అంశాలపై అవగాహన శిక్షణ తరగతులు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షన జరిగిన ముగింపు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరయ్యారు. తెలంగాణ మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ.సమాజ నిర్మాణానికి మీడియా కూడా బాధ్యతాయుతంగాపనిచేయాల్సి ఉంటుందని మీడియా అకాడమీ చైర్మన్ అన్నారు. అందుకు అనుగుణంగానే ప్రతి జిల్లాలో సీనియర్ జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వాలని ఉద్దేశంతోనే మొట్టమొదటిగా నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని సీనియర్ పాత్రికేయులకు మెరుగైన జర్నలిజం కొనసాగించేందుకు శిక్షణా తరగతులను అందిస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా నుండి అధిక మొత్తంలో శిక్షణ తరగతులకు జర్నలిస్టులు హాజరు కావడానికి ఆయన అభినందించారు. నేటి వార్తా ప్రపంచం వేగంగా డిజిటలైజేషన్ వైపు వెళ్తోంది,మీడియా అకాడమీ త్వరలోనే హైదరాబాద్ పట్టణంలో ఒక వారం రోజుల పాటు కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ శిక్షణ ద్వారా ఇప్పటికీ డిజిటల్ టూల్స్ లేదా కంప్యూటర్ వాడకంపై అనుభవం లేని పాత్రికేయులకు అవగాహన పెరుగుతుంది,. మీడియా సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మాధ్యమం. అందుకే, ఈ రంగంలో పని చేసే ప్రతి పాత్రికేయుడు నైతికంగా, చట్టపరంగా అవగాహనతో ఉండటం అత్యంత అవసరం. ఇటువంటి శిక్షణా తరగతులు పాత్రికేయులకి నైతిక విలువలపై స్పష్టత, చట్టాలపై అవగాహనను అందించడంలో కీలకపాత్ర కీలక పాత్ర వహిస్తున్నాయని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.పాత్రికేయులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య కీలక వారధిగా పనిచేస్తున్నారని, నిరంతరం సమాజానికి కొత్త విషయాలను తెలియజేస్తూ గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపినారు.ఈ శిక్షణ తరగతులు జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత సమర్థవంతంగా తమ జర్నలిజవృత్తిని ప్రజల అవసరాల కోసం అమలు చేసేందుకు ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జర్నలిస్టులు సమాజానికి సమాచారం అందించే ముఖ్యమైన వృత్తిలో ఉన్న వారి బాధ్యతల బలం వాస్తవం, నైతికత, ప్రజల సంక్షేమం వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఒక జర్నలిస్టుగా పని చేయడమనేది కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదు అది సమాజాన్ని ప్రభావితం చేయగల శక్తివంతమైన సాధనంగా మారుతుంది. ప్రజలకు నిజమైన సమాచారం ఇవ్వడం ద్వారా వాళ్ల నిర్ణయాలను ప్రభావితం చేస్తారని, జర్నలిస్టుల కు ఇది ఒక పెద్ద బాధ్యత అని జిల్లా కలెక్టర్ వివరించారు. జర్నలిస్టులు సమాజంపై ప్రభావం చూపే పాత్రధారులు కావడంతో, వారి వ్యాసాల ద్వారా సామాజిక మార్పు కూడా తేవచ్చు, వారు రాసే కథనాలు కొన్నిసార్లు ప్రభుత్వ విధానాల్లో మార్పులకు దారితీయవచ్చు, అలాగే, సామాజికంగా తక్కువగానే చూస్తున్న సమస్యలపై ప్రజల దృష్టిని ఆకర్షించి చర్చను ప్రారంభించగలుగుతారని జిల్లా కలెక్టర్ తెలిపినారు. జర్నలిజం కూడా ఒక విలువైన బాధ్యత. జర్నలిస్టులు తమ పనిని నైతిక విలువలతో చేయాలి. అవి నిబద్ధత, నిజాయితీ, ధైర్యం, బాధ్యత ం ఇవన్నీ కలిసే జర్నలిస్టుల నైతికతను నిర్మించాయి, వారి కథనాలు చదివే ప్రజలు నిజాన్ని తెలుసుకునే అవకాశం కలిగి ఉండాలి. ఒక మంచి జర్నలిస్టు ఎప్పుడూ నిజానికి తోడుగా నిలవాలన్నారు.





ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను తెలియజేసే కీలక పాత్ర జర్నలిస్టులు పోషిస్తున్నారని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అవినీతిని, ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యత జర్నలిస్టుల దని, ప్రజలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడం ద్వారా వారు ప్రభుత్వాన్ని లేదా సంస్థలను ప్రశ్నించగలుగుతారు. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ప్రక్రియ. కొన్ని సందర్భాల్లో, నిజాలను వెలికితీయడం చాలా రిస్క్ తో కూడుకున్న పని అవుతుంది. అయినా, నిబద్ధతతో కూడిన జర్నలిస్టు సత్యాన్ని వెలుగులోకి తేవాలన్న సంకల్పంతో ముందుకు వెళతారు. జర్నలిస్టు బాధ్యత అనేది చాలా విస్తృతం. అది కేవలం వార్తల రచయితగా ఉండటం కాదు, అది ప్రజల పక్షాన నిలిచే ధైర్యవంతుడిగా, సమాజం ముందు సత్యాన్ని నిలబెట్టే పరిశోధనాత్మక వ్యక్తిగా ఉండడమే. ఇవన్నీ కలిసే జర్నలిజాన్ని ఒక పవిత్రమైన వృత్తిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపినారు. ప్రస్తుత తరుణంలో మీడియా స్వరూపం మారిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత తరుణంలో జర్నలిస్టులు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం ద్వారా 41,000 దరఖాస్తులు ఇప్పటివరకు వచ్చినయి, అదేవిధంగా గత సంవత్సరం జిల్లాలో 54 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా ఈ సంవత్సరం అందుకు భిన్నంగా 1 లక్ష 18 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఇంత పెద్ద మొత్తంలో కొనుగోలు చేసినప్పుడు అక్కడక్కడ ఏర్పాటైన చిన్న చిన్న సమస్యలను సైతం పరిష్కరిస్తూ వరి కొనుగోలు ప్రక్రియను 100% పూర్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

పలువురు మీడియా ప్రతినిధులు జిల్లాలో జరుగుతున్న పలు సంఘటనల విషయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందిస్తూ ఆయన ఘటనలకు సంబంధించి తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ పత్రికేయులకు హామీ ఇచ్చారు. పాఠశాలలు కళాశాలలు డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కమిటీలను ఏర్పాటు చేసి ఆ కమిటీల ద్వారా గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల అలవాట్లను రూపుమాపేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్న అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. మాతృ మరణాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని అందుకు ఉదాహరణగా ఇటీవలే ప్రైవేట్ ఆసుపత్రి పై తీసుకున్న చర్యలపై అంశాలపై కూడా కలెక్టర్ వివరించారు.

నాగర్ కర్నూలు జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక భూమిక పోషిస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పోషిస్తున్నారని అందుకు జిల్లా జర్నలిస్టులను కలెక్టర్ అభినందించారు.

జిల్లాలోని 20 మండలాలు, 4,నియోజకవర్గాలు, జిల్లాస్థాయిలో 450 మందికి పైగా జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరీ చేశామన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ విషయాన్ని జిల్లా యంత్రాంగం పరంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ . ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగంతో పాటు మీడియా పనిచేయాలని కోరారు. ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించేందుకు మీడియా కూడా నాంది పలకాలని ఎస్పీ కోరారు. జిల్లాలో డ్రగ్స్ గంజాయి పై మీడియా వేసిన ప్రశ్నలకు ఎస్పీ కులంకషంగా సమాధానాలు ఇచ్చారు. ఈ సమావేశంలో అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఎడిటర్ ఉడుముల సుధాకర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ తోట భావనారాయణ, రాష్ట్రస్థాయి నుండి శిక్షణ అందించేందుకు వచ్చిన సీనియర్ పాత్రికేయులు, జిల్లా నుండి శిక్షణ పొందుతున్న సీనియర్, జూనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**మహబూబ్ నగర్ మే 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి):** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి తో కలిసి వివిధ శాఖల అధికారులతో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో లేదా పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు మున్సిపల్ కమిషనర్,




ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. త్రాగు నీరు,పారిశుధ్యం ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్, మోహన్ రావువివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగడి టెండర్ దారుల దోపిడీపై చర్యలు తీసుకోవాలి



మున్సిపల్ అధికారులకు పట్టింపు లేదు

దోపిడీకి సహకరిస్తున్న మున్సిపల్ కమీషనర్ ను బదిలీ చేయాలి

మున్సిపల్ కమీషనర్ వలనే మున్సిపల్ కు ఆదాయం తగ్గింది

అంగడిలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కరువైంది

టెండర్ దారులు ఇష్టారాజ్యంగా అధిక వసూళ్లు

బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి


**హుస్నాబాద్, మే 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని అంగడి టెండర్ దారులు మున్సిపల్ నిబంధనలు తుంగలో తొక్కి అంగడికి వచ్చి అమ్ముకునే, కొనుగోలు చేసే రైతులు, చిన్న వ్యాపారుల దగ్గర ఇష్టరాజ్యాంగా డబ్బులు వసూలు చేస్తూ నట్టేట మంచుతున్నారని బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు.

పట్టణంలోని అంగడిలో టెండర్ దారులు మున్సిపల్ నిర్ణయించిన ధరల కంటే రైతులు, చిన్న వ్యాపారుల దగ్గర ఎక్కువ వసూలు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగడిపై మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లేకనే టెండర్ దారులు ఇష్టం వచ్చినట్లుగా వ్యవరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ కు వచ్చే ఆదాయాన్ని అంగడి టెండర్ లో పాలొగొన్న వారిని సిండికేట్ చేసి ఎవరిని టెండర్ లో పాల్గొన్నకుండా టెండర్ ను దక్కించుకున్నారని అటు గతంలో కంటే ఎక్కువ రేట్లు పెంచుకొని టెండర్ దక్కించుకున్న తరువాత కుడా పెంచిన ధర లకంటే ఎక్కువ వసూలు చేస్తున్నారన్నారు. టెండర్ దారులకు మున్సిపల్ కమిషనర్ పూర్తిగా సహకరించడం వలనే వారి ఆటలు నడుస్తునట్లు కనబడుతుందని అంగడి టెండర్ పై పూర్తి స్తాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని ప్రభుత్వన్ని కోరారు. అంగడి వైపు మున్సిపల్ కమిషనర్ కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంగడి ద్వారా మున్సిపల్ కు వచ్చే ఆదాయం తగ్గడానికి కారణమైన మున్సిపల్ కమిషనర్ ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ అంగడి టెండర్ పై విచారణ జరిపించాలని కోరారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల సారయ్య, మండల నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్, గోపగోని అరవింద్ గౌడ్, సిపిఎం నియోజకవర్గ ఇంచార్జి గుగులోతు శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

స్పాట్లో ఒకరు మృతి

హాస్పటల్లో చికిత్స పొందుతూ కూతురు మృతి





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి):** 2025 మే 30:మృతురాలి యొక్క భర్త తెలిపిన వివరాలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నిజాంపేట చెందినటువంటి ఎర్ర వెంకట్ బాబ్జి తండ్రి నాగేంద్రం 40 సంవత్సరాలు కులం దేవంగం సాఫ్ట్వేర్ ఇంజనీర్ అయినా నేను నా భార్య ఎర్ర శ్రావణి 38 సంవత్సరాలు నా కూతుర్లు సహస్ర 13 సంవత్సరాలు లక్ష్మి ఏడు సంవత్సరాలు వీరితో కలిసి 24-5-2025 నాడు మధ్యాహ్న సమయంలో టీ ఎస్ 08 జె 8488 కియా కారులో నిజాంపేట నుండి ఓటుకి సమ్మర్ వెకిషన్ సందర్భంగా బయలుదేరడం జరిగింది ఐదు రోజుల వరకు అక్కడే ఉండి 2025-5- 29 ఈనాడు ఉదయం 4 గంటల సమయంలో అక్కడనుండి నిజాంపేటకు బయలుదేరడం జరిగింది. మార్గమధ్యలో జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం మునగాల గ్రామ శివారులో ఎన్ హెచ్ 44 హైవేలో రోడ్లో 2025-5-30 తేదీనాడు ఉదయం 6 గంటల 15 నిమిషాలు సమయంలో ఏపీ39 ఓసి 7200 గల లారీ డ్రైవర్ ఎలాంటి ముందు జాగ్రత్తలు పాటించకుండగా రోడ్డు మీద లారి ని నిలపడం జరిగింది ఎండి కేట్టర్ కూడా వేయలేదు అయితే నేను లారీ దగ్గరకు వచ్చేసరికి నాకు కనబడకుండా అయ్యింది స్పాట్లో లారీ టక్కర్ ఎన్నికల భాగంలో గుద్దడం జరిగింది నా పక్కనే ఉన్న నా భార్య స్పాట్లో చనిపోవడం జరిగింది. నా కూతుర్లు ఇద్దరు రక్తస్రావం గాయాలు కావడంతో నాకు కూడా రక్తస్రాంగాయాలు అయినాయి అయితే హైవే ఆంబులెన్స్ లో ఎమర్జెన్సీ చికిత్స నిమిత్తమై నా కూతుర్లని కర్నూలు హాస్పిటల్ తరలించడం జరిగింది అయితే నా కూతురు చికిత్స పొందుతూ ఉదయం 9 :19 నిమిషాలకు చనిపోవడం జరిగింది. ఇదంతా జరగడం గల కారణం లారీ డ్రైవర్ ముందు జాగ్రత్తలు పాటించకపోవడంతో నా కుటుంబంలో ఇద్దరు చనిపోవడం జరిగింది కాబట్టి అటు లారీ డ్రైవర్ మీద కఠినమైనటువంటి చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని మృతురాలు యొక్క భర్త ఎర్ర వెంకటేష్ ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ కు తెలపడం జరిగింది లారీ డ్రైవర్ మీద ఎస్ఐ వెంకటేష్ కేసు నమోదు చేయడం జరిగింది.



## నల్లపోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని వర్ధ నగర్ కాలనీలో శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి మరియు స్థానిక హయత్ నగర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజ్ గౌడ్ కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరి కృషితో ఈ యొక్క ఆలయాన్ని నిర్మించుకొని చుట్టుపక్కల కాలనీవాసులు అందరికీ ఆషాడ మాసంలో ఎంతో అంగరంగ వైభవంగా బోనాల నిర్వహించుకునేందుకు ఈ యొక్క దేవాలయం నిర్మించినందుకు వారికి అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలోని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శాంతియుత సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి డిఎస్పి మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని,అన్ని వర్గాల ప్రజలు ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీల ప్రతినిధులు శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని ఆయన సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండుగలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలి



**చేర్యాల మే30(ప్రజాజ్యోతి):** పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేర్యాల సిఐ ఎల్ శ్రీను కోరారు. చేర్యాల మండలంలోని వివిధ గ్రామాల పెద్ద మనుషులు,బిజెపి,బీజేవైఎం, హిందూ వాహిని సభ్యులతో బక్రీద్ పండుగ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గోవుల అక్రమ రవాణా మరియు వాటిని వధించకుండా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని , ఆవులను కొనుగోలు చేసినప్పుడు రసీదు ఉన్నటువంటి వాటిని మాత్రమే అనుమతి ఉంటుందని తెలియజేశారు.ముస్లిం సోదరులు కూడా కొనుగోలు చేసినప్పుడు రసీదును తప్పకుండా తీసుకోవాలని లేనిచో చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. హిందూ, ముస్లింలు సోదరభావంతో ఐకమత్యంగా పండుగలను జరుపుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ,హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక




**మొదటి పేజీ తరువాయి...**

పట్టణానికి రెండవ విడత ఇల్లు మంజూరు చేస్తాం అని 144 ఇల్లు పేదలల్లో పేదలను మాత్రమే ఎంపిక చేయబడ్డాయని తెలిపారు. ఎక్కడ అవినీతికి అవకాశం లేకుండా పారదర్శకంగా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు. ఎవరికైనా అర్హత లేకుండా ఇల్లు వచ్చిన అది క్యాన్సల్ అవుతుందని తెలిపారు.

నియోజకవర్గంలో 3500 ఇల్లు ఈ సంవత్సరం మంజూరు అయ్యాయని మరో 2 నెలలో రెండవ విడత ఇల్లు వస్తాయన్నారు. ఇల్లు వేగంగా కట్టుకొని గృహప్రవేశాలు జరగాలి అన్నారు. జిల్లా కలెక్టర్ కోఆర్డినేట్ చేసుకోవాలని మొదటి విడత లక్ష రూపాయలు వస్తాయన్నారు.

ఇంకా డబ్బులు లేకపోతే మహిళా సంఘాల నుండి లక్ష రూపాయలు లోన్ వస్తుందని తెలిపారు.

10 ఏళ్ల తర్వాత మీకు ఇల్లు వస్తున్నాయన్నారు. గత 10 ఏళ్లలో ఈ నియోజకవర్గంలో 1420 ఇల్లు మంజూరు అయితే 240 ఇల్లు మాత్రమే ఇచ్చారని హుస్నాబాద్ లోనే 120 ఇళ్లు ఇచ్చారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు. రోడ్లు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం, నియోజవర్గంలో ఏ సమస్య ఉన్న పరిష్కారం చేస్తా అని తెలిపారు.

త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని 9 తారీఖు లోపు అందరూ ముగ్గులు పోయాలన్నారు. హౌసింగ్, రెవిన్యూ అధికారుల పర్యవేక్షణ ఉంటుందన్నారు. హుస్నాబాద్ లో ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇళ్ళు ఉంటుందన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదు హనుమంతుని గుడి లేని ఊరు లేదు అనే విధంగా ఉండేదని 10 ఏళ్ల తర్వాత సంబరాల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుందని అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఇల్లు రాని వారి పరిశీలిస్తున్నాం వచ్చే విడతలో ఇస్తాం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం అని అందరు సొంతింటి కల నిజం చేసుకోవాలని తెలిపారు.

ఇప్పటి వరకు 65 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, బస్ స్టేషన్ ల అభివృద్ధి చేస్తున్నాం అని వెల్లడించారు. హుస్నాబాద్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

150 పడకల ఆసపత్రి నిర్మాణం జరుగుతుందని, శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి ఏర్పాటు చేశాం అన్ని పనులు జరుగుతున్నాయని వెనుకబడ్డ ప్రాంతంలో అందరూ బాగా చదువుకోవాలన్నారు.

కోహెడ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ 200 కోట్లతో నిర్మిస్తున్నాం అని తెలిపారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఇతర ముఖ్య నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి, మే 30(ప్రజా జ్యోతి):** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో శుక్రవారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టణ కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు, నూతన రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు చెక్కుల పంపిణీ, గ్రామ పంచాయతీ అధికారులకు నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అదనపు ఎస్పీ టి.వి.హనుమంత్ రావు, ఆర్డీఓ వాసు చంద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భగీరథుడి పట్టుదల అందరిలో ఉండాలి

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మే 30 (ప్రజా జ్యోతి):** గంగను దివి నుంచి భూమికి దింపిన మహా తపస్వి భగీరథుడని భగీరథుడి సహనం పట్టుదల ప్రతి ఒక్కరిలోనూ ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలోని మర్రికుంటలో నూతనంగా ఏర్పాటుచేసిన ఏకశిల భగీరథ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథుడి పట్టుదల మనందరిలోన ఉండాలని మనం చేపట్టే పనులను పూర్తి చేసే వరకు వదిలిపెట్టకూడదని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించబోతుందని అందులో సగరులకు సైతం రాజకీయపరమైన అవకాశాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక వనపర్తి నియోజకవర్గంలో జిల్లా స్థాయి నామినేటెడ్ పదవికి మన సగర సోదరుడైన గోవర్ధన్ సాగర్ ను నియమించామని ఎమ్మెల్యే తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోని సగరులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించిన ప్రభుత్వం ఏకైక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే గుర్తులు చేశారు. సగరుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందామని మీ సంఘంలోని ముఖ్యులు మాట్లాడుకునే సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వనపర్తి పట్టణంలోని సగరుల కోసం కళ్యాణ మండపాన్ని సంబంధించి నివేదికలు తయారు చేయాలని ఎమ్మెల్యే సంఘం నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ మోడల తిరుపతయ్య సాగర్ , జిల్లా గ్రంధాల అధ్యక్షుడు గోవర్ధన్ సగర, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యం సాగర్ , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హరికిషన్ సాగర్ , రాష్ట్ర గౌరవ సలహాదారులు ఆర్బి ఆంజనేయులు, రాష్ట్ర సగర సంగం ఉపాధ్యక్షులు చిలుక సత్యం సాగర్ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, మరికుంట సగర అధ్యక్షులు చీర్ల ఆంజనేయులు ,రాష్ట్ర మహిళా మాజీ అధ్యక్షురాలు మహేశ్వరి సగర, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు





శ్రీనివాసులు సగర, గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ సగర, వనపర్తి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సగర, మాజీ కౌన్సిలర్ చీర్ల సత్యం సగర, వనపర్తి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు చీర్ల జనార్ధన్ సగర, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావుల నాగరాజు సాగర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిలుక జ్యోతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చీర్ల జ్యోతి,గొబ్బూరి చంద్రాయుడు సగర ఛీర్ల నాగేంద్రం సగర, టౌన్ యూత్ అధ్యక్షులు చీర్ల మహేష్ సాగర్, మర్రికుంట ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు సగర కోశాధికారి మో డల శివసాగర్ ఉపాధ్యక్షులు యాదగిరి సాగర్ పట్టణ మాజీ అధ్యక్షులు చీర్ల పెదనాగులు సగర, ప్రధాన కార్యదర్శి చీర్ల రాజు గౌరవ అధ్యక్షులు చీర్ల నాగేంద్రం కోశాధికారి మోడల్ శివ ఉపాధ్యక్షులు మోడల్ యాదగిరి చీర్లనాగ స్వామి చీర్ల జనార్ధన్ చీర్ల శ్రీనివాసులు చీర్ల అయ్యన్న చీర్ల సత్యం చీర్ల నాగరాజు మహేష్ గుంటి సుధాకర్ గుంటి మహేష్ రాజు ఛీర్ల శాంతన్న సగర, తదితరులు పాల్గొన్నారు.